Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 193 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 06-08-2025 పేజీలు :12 వెల :2/-

## 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం...



2లో

లోక్‌సభకు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

- భారత్‌కు రాక సులభతరం.. 172 దేశాలకు విస్తరించిన ఈ-వీసా సౌకర్యం
- మొత్తం 13 వర్గేర్రు విభాగాల్లో ఈ-వీసాలు జారీ
- 32 విమానాశ్రయాలు, 6 ఓడరేవుల ద్వారా దేశంలోకి ప్రవేశానికి అనుమతి
- ఏప్రిల్-జూన్ మధ్య టూరిస్ట్ వీసా ఫీజుపై ప్రత్యేక రాయితీ
- పర్యాటకం, వ్యాపారాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

## న్యాయ వ్యవస్థను అవమానిస్తారా?.. హరీష్ పై మంత్రి ఉత్తమ్ ఫైర్



2లో

- నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పండి
- మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు
- నిజం చెప్పకుండా డూప్ ప్రెజెంటేషన్ మరో సారి ఇచ్చారు
- నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా?
- తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు
- హరీష్ మాటలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే బెస్ట్

హైదరాబాద్ : బ్యాలెట్ పద్ధతిలోనే అన్ని ఎన్నికలను నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను కోరామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు. అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలు ఇవిఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేసి తిరిగి పేపర్ బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతిని గుర్తు చేశామన్నారు. అమెరికా, యుకె, జర్మనీ, ఇటలీతో పాటు ఇంకా చాలా దేశాలు ఇవిఎంలతో కొన్ని ప్రయోగాలు చేసి, ఆ తరువాత ప్రజలకు అనుమానాలు రావడంతో ఓటింగ్ మెషిన్లను వద్దనుకుని తిరిగి పేపర్ బ్యాలెట్‌కే వెళ్లాయని తెలిపారు. నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికలతోనే పేపర్ బ్యాలెట్‌ను ప్రవేశపెట్టి, ఆ తర్వాత వచ్చే పార్లమెంట్ సాధారణ ఎన్నికలను కచ్చితంగా పేపర్ బ్యాలెట్‌తో నిర్వహించాలని నిర్వహించాలని ఇసిఐకి స్పష్టం చేశామన్నారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు.

- బీహార్ ఎన్నికల నుంచే వాడాలి
- ఎన్నికల హామీలను అమలు చేయని పార్టీలపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ నేతల విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో కెటిఆర్ సారథ్యంలోని ప్రతినిధుల బృందం భేటీ
- కాళేశ్వరం నివేదిక మొత్తం గ్యాసే
- మైకులు కట్ చేయకుండా మాట్లాడనిస్తే అసెంబ్లీలో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటాం
- ఇసితో భేటీ అనంతరం కెటిఆర్





అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సంస్కరణలు, ప్రతిపాదనలు, ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చించాలన్న భారత ఎన్నికల కమిషన్ ఆహ్వానం మేరకు వారితో సమావేశమయ్యామని చెప్పారు. బీహార్‌లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ మీద వస్తున్న అనుమానాలు, దాదాపు 65 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, అక్కడి రాజకీయ పార్టీలు చేస్తున్న ఆందోళనపై ఎన్నికల కమిషన్‌తో మాట్లాడామని అన్నారు. చనిపోయిన వారి ఓట్లు, వలస కార్మికులు, స్పందించని వారి ఓట్లను తీసేశామని కమిషన్ చెప్పిందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని ఓటరు జాబితా సవరణ చేయాలని తాము చెప్పామని పేర్కొన్నారు. అర్హుడైన ఒక్క వ్యక్తికి కూడా ఓటు పోవద్దని కమిషన్‌కు తాము స్పష్టం చేశామని అన్నారు.

**కారును పోలిన గుర్తుల వల్లనే ఓటములు**

కారు గుర్తును పోలిన గుర్తులతో బిఆర్ఎస్‌కు జరుగుతున్న నష్టాన్ని వివరించి తక్షణమే వాటిని తొలగించాలని కోరినట్టు కెటిఆర్ తెలిపారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు స్థానంలో కారు గుర్తును పోలిన రోడ్ రోలర్ గుర్తు వల్ల అసలు ప్రచారమే చేయని ఇండిపెండెంట్ అభ్యర్థికి 27 వేల ఓట్లు వచ్చిన విషయాన్ని కమిషన్‌కు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆ ఎన్నికలో కేవలం 5 వేల ఓట్ల తేడాతో బిఆర్ఎస్ ఓడిపోయిందని, అందుకు రోడ్ రోలర్ గుర్తు కారణమని గణాంకాలతో వివరించామన్నారు.

**వంద కోట్ల ఓటర్లు ఉన్న దేశంలో మిషన్‌లతో నష్టమే**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో దాదాపు వంద కోట్ల ఓటర్లు మన దేశంలో ఉన్నారని కెటిఆర్ తెలిపారు. ఇలాంటి దేశంలో మిషన్‌లతో నష్టం జరుగుతుందని, తమ ఓటు అనుకున్న వ్యక్తికి పోవడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తే

మిగతా 2లో

## బెంగాలీ భాషతో ఎవరూ ఆడుకోవద్దు: దీదీ



కామర్పుకుర్(పశ్చిమ బెంగాల్): 'ఎవరూ మా బెంగాలీ భాషతో ఆడుకోకూడదు, అవమానించకూడదు. బంగ్లా(బెంగాల్) లేకుండా భారత్ ఉంటుందా?' అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం అన్నారు. 'బెంగాలీ సాహితీవేత్తలు రబీంద్రనాథ్ టాగోర్ జాతీయ గీతాన్ని రాశారు. బంకీమ్ చంద్ర ఛటోపాధ్యాయ జాతీయ గేయాన్ని రాశారు' అని పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస అన్ని మతాలవారు, అందరూ సామరస్యంతో బతకాలని బోధించారన్నారు. హుగ్లీ జిల్లాలోని కమర్పుకూర్‌లో రామకృష్ణ మఠం, మిషన్ అతిథి గృహానికి శంకుస్థాపన చేసిన తర్వాత మమతా బెనర్జీ మాట్లాడుతూ 'నేను రామకృష్ణ పరమహంస బోధనలను నమ్ముతాను. అన్ని మతాలవారు సామరస్యంతో ఉండాలని ఆయన బోధించారు. మన మధ్య చీలికలు లేవు. ప్రతి ఒక్కరూ కలిసి

మిగతా 2లో



## ఉపాధి హామీ నిధులు పెంచండి.. కేంద్ర మంత్రికి మంత్రి సీతక్క విజ్ఞప్తి

హైదరాబాద్: రాష్ట్రానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచాలని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు. మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంగళ వారం సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలసి ఆమె కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## నిజమైన భారతీయుడు ఎవరనేది మీరు నిర్ణయించలేరు.. సుప్రీంకు కూటమి నేతల కౌంటర్



న్యూఢిల్లీ: భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించిన విషయం తెలిసిందే. కాగా రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని స్పష్టం చేశాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు మంగళవారం సమావేశమై చర్చించారు. 'రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలు అంగీకరించారు' అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ

మిగతా 2లో

## వీసాలపై అమెరికా మరో బాంబు.. టూరిస్టు వీసాలకు బ్యాంకు గ్యారంటీలు

2లో

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు



2లో

## ట్రంప్ వార్నింగ్.. భారత్ కౌంటర్



రష్యా : రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయాలని.. లేదంటే అధిక సుంకాలు విధిస్తామంటూ భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో అమెరికాకు భారత్ కౌంటర్ ఇచ్చింది. రష్యా నుంచి దిగుమతుల విషయంలో అమెరికా,యూరోపియన్ యూనియన్‌లు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని భారత్ మండిపడి ంది. అణు పరిశ్రమకు అవసరమైన యురేనియం హెక్సా ఫ్లోరైడ్‌ను, విద్యుత్ వాహనాలు, ఎరువుల తయారీకి అవసరమైన పలేడియంను అమెరికా రష్యా నుంచి ఎందుకు దిగుమతి చేసుకుంటోందని ప్రశ్నించింది. రష్యా నుంచి మీరు దిగుమతులు చేసుకుంటే ఒప్పు, మేము దిగుమతి చేసుకుంటే తప్పా అంటూ నిలదీసింది. ఉక్రెయిన్ ఘర్షణల అనంతరం అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసనాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకొంటున్నామని భారత విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేసింది. తమ దేశ ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకొంటామని భారత్ తేల్చి చెప్పింది.

## ఎన్‌హెచ్ 65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

- మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఆరు వరుసల రహదారి
- సర్వీస్ రోడ్డు నిర్మాణానికి అంగీకారం
- ప్రతిపాదనలు పంపిస్తే ఈ నెలలోనే అనుమతి



# ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే బెస్ట్

అది ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. అందుకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను పక్కనపెట్టి తిరిగి పేపర్ బ్యాలెట్ తీసుకోవాలని తమ పార్టీ తరపున కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరామన్నారు.

**పార్టీలు ఇచ్చే అడ్డగోలు వాగ్దానాలపై ఇసిఐతో చర్చించాం**

ఎన్నికల్లో పార్టీలు ఇచ్చే హామీలు,అడ్డగోలు వాగ్దానాలపై కూడా ఎన్నికల కమిషన్‌తో చర్చించామని కెటిఆర్ తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి 420 హామీలు ఇచ్చి, ఒక వేలంపాట లాగా నోటికొచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించిందని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎలా తప్పించుకుంటుందో ఎన్నికల సంఘానికి వివరించామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోకి కట్టుబడి ఉండకపోతే వారిని శిక్షించే బాధ్యత, అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా మోసం చేస్తే వారి సభ్యత్వాన్ని రద్దు చేసి, ఎన్నికల్లో పాల్గొనడానికి వీలు లేకుండా అనర్హత వేటు వేయాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

**దేశంలో ఎన్నికల సంస్కరణలు రావాలి**

భారతదేశంలో ఇంకా ఎన్నికల సంస్కరణలు రావాలని కెటిఆర్ ఆకాంక్షించారు. ఎన్నికల ఖర్చు విషయంలో, దొంగ హామీలు ఇచ్చి ప్రలోభ పెడుతున్న పార్టీల విషయంలో, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను వంచిస్తున్న పార్టీలు, నేతల విషయంలో కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. చాలా విషయాలను తమ పార్టీ నుంచి రాతపూర్వకంగా సమర్పించామని చెప్పారు. ఎప్పటికప్పుడు తమకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కమిషన్ కోరిందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నాటకాలను బిసిలు అర్థం చేసుకున్నారు**

బిసిలతో కాంగ్రెస్ పార్టీ క్రూరమైన పరిహాసం ఆడుతుందని శాసనసభలో బిల్లు పెట్టినప్పుడే తాము చెప్పామని కెటిఆర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ డ్రామా చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే లేవు అని, ఇంకా వేరే హామీలు కూడా ఉన్నాయని, వాటిని అమలు చేయకుండా ఆ పార్టీ నాటకాలు ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ చేతుల్లో ఉన్న ఈ పనులు చేయకుండా తమ చేతుల్లో లేని రాజకీయ రిజర్వేషన్ల మీద కాంగ్రెస్ నానా యాగీ చేస్తున్నదని విమర్శించారు. ఊహాజనిత శత్రువులను చూపించి తప్పించుకుంటే కుదరదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలను తెలంగాణ ప్రజలు ముఖ్యంగా బిసిలు అర్థం చేసుకున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**మైకులు కట్ చేయకుండా మాట్లాడనిస్తే ఫుట్‌బాల్ ఆడుకుంటాం**

కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని కెటిఆర్ మండిపడ్డారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్‌ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకీ దమ్ముందా..? అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.

# 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం...

**హైదరాబాద్ :** భారత ఈ-వీసా సౌకర్యాన్ని ప్రస్తుతం 172 దేశాల పౌరులకు అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ-వీసా పొందిన విదేశీయులు దేశంలోని 32 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా భారత్‌లోకి ప్రవేశించవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కీలక వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం 13 సబ్ కేటగిరీల్లో ఈ-వీసాలు జారీ చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. వీటిలో ఈ-టూరిస్ట్, ఈ-బిజినెస్, ఈ-మెడికల్, ఈ-మెడికల్ అటెండెంట్, ఈ-కాన్ఫరెన్స్, ఈ-ఆయుష్, ఈ-ఫిల్మ్, ఈ-స్టూడెంట్ వీసాలు వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటకం, పెట్టుబడులు, ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వీసా నిబంధనలను సరళీకృతం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన వివరించారు.

విదేశీ పర్యాటకులను, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే 2014 నవంబర్‌లో 43 దేశాలకు ఈ-వీసా సదుపాయాన్ని ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. ఈ-వీసా దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని, విదేశీయులు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

పర్యాటకులను ప్రోత్సహించే ఉద్దేశంతో 2019లో 30 రోజుల డబుల్ ఎంట్రీ ఈ-టూరిస్ట్ వీసాను 25 డాలర్ల ఫీజుతో ప్రారంభించామని బండి సంజయ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో (ఆఫ్-సీజన్) పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈ ఫీజును 10 డాలర్లకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. పర్యాటకం, వ్యాపారం, వైద్యం వంటి చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం విదేశీయులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారత్‌కు వచ్చేందుకు ఈ-వీసా విధానం ఎంతగానో దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# న్యాయ వ్యవస్థను అవమానిస్తారా?.. హరీష్ పై మంత్రి ఉత్తమ్ ఫైర్

**హైదరాబాద్:** ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్‌ఎస్‌కు చులకన భావం అని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చట్టసభలు, న్యాయస్థానాలంటే కూడా గౌరవం లేదని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం లేదని విమర్శించారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో నియమించిన జ్యుడిషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదని ఆరోపించారు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదని, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్డీఎస్‌ఏ మీద నమ్మకం లేదని, మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసి ఘోష్ ను అవమానిస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి ఉత్తమ్ మంగళవారం బిఆర్‌ఎస్ నేత హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం ఎన్ని అవకతవకలకు పాల్పడింది..ఎన్ని అక్రమాలకు పాల్పడిందో జ్యుడిషియల్ కమిషన్ విచారణలో బయటపడిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు బండారం బట్టబయలైందని, అందుకే తేలు కుట్టిన దొంగల్లా హరీష్ రావు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు. వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టిన బీఆర్‌ఎస్ నేతల నిజస్వరూపాన్ని జ్యుడిషియల్ కమిషన్ బయటపెట్టిందని, జస్టిస్ పీసీఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిందని, అది రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రాసిన రిపోర్టు కాదనే విషయాన్ని హరీష్ రావు మరిచిపోయినట్లున్నారని విమర్శించారు.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు బదులు కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటి నుంచి డిజై న్లు, నిర్మాణంలో లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వరకు జరిగిన అవకతవకలన్నింటిపై కమిషన్ సమగ్రంగా విచారణ జరిపిం దని, ఎవరెవరు తప్పులు చేశారో, ఎవరెవరు అందుకు బాధ్యులనే వివరాలను కూడా ఈ నివేదికలో వెల్లడించిందని గుర్తు చేశారు.

**తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు**

తామేం తప్పు చేయలేదని పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలదీశారు. అప్పటి సీఎం కేసీఆర్, ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావును కూడా పీసీ ఘోష్ కమిషన్ విచారించిందని, వారిద్దరు స్వయంగా జ్యుడిషియల్ కమిషన్ ఎదుట హాజరయ్యారని, ఇప్పుడు పార్టీ ఆఫీసులో పెడబొబ్బలు పెడుతున్న హరీష్ రావు ఆరోజు కమిషన్ ముందు ఎందుకు ఈ వివరాలు చెప్పుకోలేదు..? అని ప్రశ్నించారు.

హరీష్ అబద్ధపు సాక్ష్యాలు, బుకాయింపులన్నీ న్యాయ వ్యవస్థ ముందు అబద్ధాలుగా తేలిపోయాయన్నారు. ఆయన చేసిన తప్పులన్నీ బయటపడ్డాయని, జ్యుడిషియల్ కమిషన్ విచారణలో కేసీఆర్ పాత్ర ఏమిటో, హరీష్ రావు చేసిన ఘనకార్యాలేమిటో తేలిపోయిందని, ఎవరెవరు ఏమేం తప్పులు చేశారో కూడా బయటపడిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే భయం వాళ్లను వెంటాడుతోందని అన్నారు.

అందుకే పార్టీ ఆఫీసుకు వచ్చి ఏకంగా జ్యుడిషియల్ కమిషన్ ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారని, న్యాయబద్ధ కమిషన్ కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఇంకా ఎన్నిరోజులు ఇలా తెలంగాణ ప్రజల కళ్లుగప్పి, మభ్యపెడతారని, విచారణ కమిషన్ తేల్చిన విషయాలపైనా, ఇచ్చిన నివేదికపైన అసెంబ్లీలో చర్చిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై తమ ప్రభుత్వానికి గౌరవముందని, అందుకే అసెంబ్లీలో ఈ నివేదికను చర్చించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఫాంహౌస్‌లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్ లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలని అన్నారు. అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకుని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలన్నారు.

**నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా**

మీరు వేలకోట్ల అవినీతి చేస్తే ఒప్పు.. మేం విచారణ చేసి నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా.? అని ఉత్తమ్ ప్రశ్నించారు. కమిషన్ల కక్కుర్తితో ప్రజలను, రైతులను పదేళ్లపాటు మోసం చేశారని, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతులు ఇస్తే దాచిపెట్టారన్నారు. నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజీల నిర్మాణం వద్దని చెపితే తొక్కిపెట్టారని, బ్యారేజీలు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారని అన్నారు.

కుంగి పోయే ప్రాజెక్ట్ కట్టినందుకు సిగ్గుపడాల్సింది పోయి హరీష్ రావు కొత్త రికార్డు సృష్టించారని, అది తమ గొప్పతనం అని జనం చెవిలో పువ్వులు పెట్టె ప్రయత్నం చేశారన్నారు. ఒక్క మాట కూడా నిజం చెప్పకుండా దూప్ ప్రెజెంటేషన్ మరో సారి ఇచ్చారన్నారు.

నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్‌కు ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో ఇచ్చారని, తమ ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లు కూడా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్ట్ కు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇక్కడే కాదు..ఎక్కడైనా పనులు జరుగకుండా ఒక్క రూపాయి బిల్లు ఇవ్వకూడదని ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేశారని చెప్పారు. చివరకు కేబినేట్ ఆమోదం లేకుండానే మామ అల్లుళ్లు సంతకాలు చేసుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణ ప్రజలను దగా చేశారని ఆరోపించారు.

తెలంగాణ ప్రయోజనాలను పాతరపెట్టి, ఆర్థికంగా లక్ష కోట్ల దుర్మార్గానికి ఒడిగట్టిన బీఆర్‌ఎస్ లీడర్లకు నైతికంగా మాట్లాడే హక్కు కూడా లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్‌హెచ్65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘంగా సమావేశమై చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపిలు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డిలు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న పలు రహదారులకు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వినతిప త్రం అందించారు. కేంద్రమంత్రి గడ్కరీతో సమావేశం పై మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప్పల్ ఫ్లైఓర్ పనులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, వీటితో రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల అందించేందుకు హ్యామ్ విధానంలో ఇప్పటికే రోడ్లను ఎంపిక చేశామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు స ర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. డెత్ రోడ్డుగా పిలిచే హైదరాబాద్- టు విజయవాడ రహదారిపై (ఎన్‌హెచ్-65) జూ లై 27 న జరిగిన ప్రమాదంలో ఏపికి చెందిన ఇద్దరు డిఎస్పీల మృతి చెందిన విషయాన్ని గడ్కరీ దృష్టికి మంత్రి కోమటిరెడ్డి తీసుకెళ్లారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా గడ్కరీ స్పందించారు. ఆగష్టు 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్‌లో ఎన్‌హెచ్-65 విస్తరణకు ఆమోదిస్తామని త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని గడ్కరీ హామీనిచ్చారు.

**ఆరు వరుసల రహదారిగా రీజనల్ రింగ్‌రోడ్డు**

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేసిన విషయాన్ని గడ్కరీతో మంత్రి కో మటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా ప నులు ప్రారంభించాలని గడ్కరీని మంత్రి కోరారు. 4 వ రుసలుగా నిర్మించాలనుకున్న రీజనల్ రింగ్‌రోడ్డు ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 6 వరుసలు గా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు మాడిఫై చేస్తున్నామని, టెండర్లను సైతం అందుకు అనుగుణంగా ఫైనలైజ్ చేస్తమని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం ఇండస్ట్రీయల్ కారిడార్‌గా రూపుదిద్దుకొనున్న నేపథ్యంలో వేగంగా పనులు చేపడితే అనుకున్న వ్యయంలోనే భూసేకరణ పూర్తవుతుందని, ఆలస్యం జరిగితే భూ సేకరణకు ధరలు పెరి గి ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వివరించారు. మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన గడ్కరీ అలైన్‌మెంట్ ప్రపోజల్స్ పంపితే, అనుకున్న దానికన్నా ముందే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారు.

**ఎల్‌బినగర్-మల్కాపూర్ ఎలివేటెడ్ కారిడార్‌గా**

చింతల్‌కుంట చెక్‌పోస్ట్ నుంచి హయత్‌నగర్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు దాదాపు 5 ట కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించడంతో పాటు నాగ్‌పూర్‌లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌గా నిర్మాణం చేపట్టాలని కేంద్రతమంత్రి గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి గడ్కరీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హైదరాబాద్ -టు శ్రీశైలం రహదారి టైగర్ రిజర్వ్ నుంచి వెళ్తున్న ప్రాం తాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా గుర్తించాలని మంత్రి కో మటిరెడ్డి విజ్ఞాపనకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ఆమో దం తెలిపారు. దీనికి సంబంధించిన అలైన్‌మెంట్‌కు అ ప్రూవల్ ఇస్తామని కేంద్రమంత్రి గడ్కరీ హామీనిచ్చారు. హైదరాబాద్ %-% టు మన్నెగూడ ఈ రహదారికి సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న అంశాన్ని త్వర గా పూర్తి చేసి కాంట్రాక్టర్‌ను ఒప్పించి త్వరితగతిన ప నులు పూర్తిచేయడానికి సహకరించాలని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తి చే శారు. వేగంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు. ' ఇవే కాకుండా, సేతు బంధన్, సిఆర్‌ఐఎఫ్ నుంచి ప్రపోజల్స్ ఫర్ సాంక్షన్ కు మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేయగా వచ్చే వారం ప్ర పోజల్స్ పంపించి మంజూరు చేయించుకోవాలని గడ్కరీ మంత్రి కోమటిరెడ్డికి సూచించారు.

# ఉత్తరాఖండ్‌లో వరద బీభత్సం.. నలుగురు మృతి

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌ల ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా నలుగురు మృతి చెందగా, పదులసంఖ్యల ఇళ్లు కొట్టుకుపోయాయి. దీంతో 50పైగా మంది గల్లంతైనట్లు సమాచారం. కుంభవృష్టితో ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలి గ్రామంలో ఆకస్మిక వరదలు వచ్చాయి. ఈ వరదల్లో 25 హోటళ్లు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ధరాలి సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ పైనుంచి ఒక్కసారిగా ధరాలి గ్రామంపైకి వరద ప్రవాహం వచ్చింది.

వరదలు ధరాలిలోని ఇళ్లను ముంచెత్తుతున్నాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. దీంతో భద్రతా బలగాలు యుద్ధప్రాతిపదికన సహాయచర్యలు చేపట్టాయి. పోలీసులు, ఆర్మీ, 4 ఎస్‌డీఆర్‌ఎఫ్, 3 ఐటిబిపి బృందాలు ఈ సహాయచర్యల్లో పాల్గొంటున్నాయి. గ్రామస్థులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఈ మేరకు పుష్కర్ సింగ్ ధామితో.. అమిత్ షా ఫోన్లో మాట్లాడారు. ధరాలిలో వరద పరిస్థితులపై షా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తిరుమల



పర్యటనలో ఉన్న పుష్కర్ సింగ్ ధామి.. వరదల గురించి తెలియగానే తన పర్యటనను రద్దు చేసుకున్నారు. వెంటనే తిరుపతి నుంచి ఉత్తరాఖండ్‌కు బయలుదేరారు. కాగా, ఉత్తరాఖండ్ వరద బీభత్సంపై ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద ఘటనపై ఉత్తరాఖండ్ సిఎంతో మాట్లాడానని.. ఘటనాస్థలంలో ముమ్మరంగా సహాయ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

# బెంగాలీ భాషతో ఎవరూ ఆడుకోవద్దు: దీదీ

బతకాలనే రామకృష్ణ పరమహంస బోధించారు. స్వామి వివేకానంద కూడా 'ఐక్యమత్యమే బలం' అన్నారు. వివేకానంద, సుభాష్‌చంద్ర బోస్, రాజా రామ్మోహన్ రాయ్ వంటి వారిదందరి భాష బెంగాలీయే అని పేర్కొన్నారు. 'ప్రజలు నీటిని వారి భాషల్లో వేరువేరు రీతుల్లో పిలుస్తారు. అలాగే అమ్మను కూడా ఆయా భాషల్లో వేరువేరుగానే పిలుస్తారు, అయినప్పటికీ అమ్మ అమ్మే' అన్నారు. కామర్పుకూర్ రామకృష్ణ మఠం కార్యదర్శి స్వామి లోకోత్తరానంద చైర్మన్‌గా జైరంబాటి కామర్పుకూర్ అభివృద్ధి బోర్డు ఏర్పాటును కూడా మమతా బెనర్జీ ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఉపాధి హామీ నిధులు పెంచండి.. కేంద్ర మంత్రికి మంత్రి సీతక్క విజ్ఞప్తి

మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ఏడాది కేంద్రం 12 కోట్ల పని దినాలు మంజూరు చేసినప్పటికీ, ఈ ఏడాది కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేయడం గ్రామీణాభివృద్ధికి అడ్డంకిగా మారిందని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు.

ఉపాధిపై ఆంక్షలు లేకుండా నిధులను పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. సీతక్క విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఎంపి కనిమొళిని కలిసిన సీతక్క..**

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి మంగళవారం ఢిల్లీలో డిఎంకె ఎంపి కనిమొళిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఒకరికొకరు తెలుసుకున్నారు. సీతక్కను తమిళనాడుకు రావాలని కనిమొళి ఆహ్వానించారు.

# నిజమైన భారతీయుడు ఎవరనేది మీరు నిర్ణయించలేరు.. సుప్రీంకు కూటమి నేతల కౌంటర్

పేర్కొంది. కాగా రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని వయనాడు కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. మంగళవారం పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నిజమైన భారతీయుడు ఎవరనేది న్యాయమూర్తులు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత' అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరని, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక అన్నారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు



**హైదరాబాద్:** రుతుపవన ద్రోణి, బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం రాష్ట్రంలోని వికారాబాద్, సంగరెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజులు సైతం పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా మంగళవారం అత్యధికంగా హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో 115.6 మిల్లీమీటర్లు, షేక్‌పేటలో 105.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# వీసాలపై అమెరికా మరో బాంబు.. టూరిస్టు వీసాలకు బ్యాంకు గ్యారంటీలు




**వాషింగ్టన్:** వలసదారులపై కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్న అమెరికా తాజాగా వీసా ఆశావహుల నెత్తిపై మరో బాంబు పేల్చడానికి సిద్ధమయింది. బిజినెస్, టూరిస్టు వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు 15 వేల డాలర్లదాకా బాండ్ చెల్లించాలని ఆ దేశం ప్రతిపాదించింది. ఈ మేరకు మంగళవారం(స్థానిక కాలమానం ప్రకారం)ఫెడరల్ రిజిస్ట్రీలో నోటీసులు పబ్లిష్ చేయనుంది. 12 నెలల పైలట్ ప్రోగ్రాం కింద ఈ కొత్త నిబంధనను తీసుకు రానున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. బీ1( బిజినెస్), బీ2(టూరిస్టు) వీసాలపై ఈ నిబంధనను తీసుకు రానున్నారు. ఫెడరల్ రిజిస్ట్రీలో అధికారిక నోటీసు పెట్టిన 15 రోజుల్లో ఈ పైలట్ పథకం అమలుకానుంది. దీనిప్రకారం బిజినెస్, పర్యాటక వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా ప్రవేశం పొందాలంటే కనీసం 5వేలు, 10 వేలు,లేదా 15 వేలడాలర్లదాకా సెక్యూరిటీ బాండ్లను సమర్పించాల్సి ఉంటుంది. వీసాకోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ సదరు వీసాదారుడు నిబంధనలు సక్రమంగా పాటించి, గడువు పూర్తయిన తర్వాత దేశం వీడి వెళ్లే సమయంలో ఈ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు. అలా కాకుండా చట్టవిరుద్ధంగా నడుచుకున్నా, గడువు ముగిశాక కూడా అమెరికాలో ఉండడం లాంటివి చేస్తే ఎలాంటి రీఫండ్ దక్కదు. అయితే ఈ బాండ్ నిబంధన అన్ని దేశాలకు వర్తించదట! షూరిటీ వర్తించే దేశాల జాబితాను అమెరికా విదేశాంగ శాఖ త్వరలోనే ప్రకటించనుంది. 90 రోజుల బిజినెస్, పర్యాటక ప్రాణాల కోసం తీసుకొచ్చిన వీసా వేవర్ పథకం కింద ఉన్న దేశాలకు ఈ బాండ్ వర్తించబోదని సంబంధిత అధికారులు చెప్పారు. ఈ పథకం కింద 42 దేశాలున్నాయి. అందులో మెజారిటీ ఐరోపా దేశాలు కాగా కొన్ని ఆసియా, మధ్యప్రాచ్యంనుంచి కూడా ఉన్నాయి. వీసా గడువు తీరినా కొంతమంది దేశం వీడి వెళ్లడం లేదని, అందుకోసమే ఈ నిబంధనను తీసుకువచ్చినట్లు అధికారులు చెప్తున్నారు. గతంలో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ఈ తరహా పైలట్ ప్రాజెక్టును తీసుకువచ్చారు. అయితే కొవిడ్ మహమ్మారి కారణంగా అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రయాణాలు నిలిచిపోవడంతో అది పూర్తిస్థాయిలో అమలు కాలేదు.

# జనాభా లెక్కన "బీసీ రిజర్వేషన్లు బీసీల హక్కు" రాజకీయ పార్టీల బిక్షం కాదు. బీసీలు ఓటు చైతన్యం, ప్రజాస్వామిక పోరాటాల ద్వారా రాజ్యాంగ బద్ధ హక్కులను సాధించుకోవాలి..ముకుంద నాగేశ్వర్,-జేఏసీ చైర్మన్,వికారాబాద్



జిల్లా... సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...దేశవ్యాప్తంగా ఎటువంటి కులగణన జనగణన లేకుండా అప్పటి ప్రస్తుత కేంద్రప్రభుత్వం ఈ.డబ్ల్యూ.ఎస్ పేరుతో 6 శాతం లేని వర్గాలకు 10 శాతం విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించినట్లు, ఈ పార్లమెంట్ సమావేశాలలో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. పార్లమెంట్ లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ గారి మాటలైన "ఎంత జనాభాకు అంత వాటా" అన్న నినాదం శుభ పరిణామం కావున కాంగ్రెస్ పార్టీ విద్య, ఉద్యోగ, చట్టసభల్లో మరియు పార్టీ పదవుల్లో కూడా దేశవ్యాప్తంగా ఈ నిబంధనలు పాటించి అమలు చేయాలని కోరుతున్నాం.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వాలు నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే మరియు కులగణన చారిత్రాత్మక ఘట్టాలు వీటిని క్రోడీకరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి.

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బీసీల రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రంపై నెట్టేసి చేతులు దులుపుపోకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగణన రిపోర్ట్ శాసనసభలో ప్రవేశ పెట్టిన సమయంలో పిసిసి అధ్యక్షుడి మాటతో పార్టీ పరంగా నైనా రిజర్వేషన్లు అమలు చేస్తాం అన్నట్లుగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి.తెలంగాణాలో బీసీల ఓట్లు లేకుండా ఒక ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ కూడా గెలవలేని ఒకటి రెండు సామాజిక వర్గాలు రాజకీయ పార్టీల ముసుగులో జనాభాకు మించి తమ వర్గాలకి చట్టసభల్లో ప్రాధాన్యం కల్పిస్తూ బీసీల హక్కులను హరిస్తున్నాయి.

ఓటు చైతన్యంతో తమ ఓటు తామే వేసుకుంటే అన్ని జనరల్ స్థానాలు గెలిచే అవకాశం ఉన్న బీసీలు అల్పసంఖ్యాక వర్గాలకు పార్టీల ముసుగులో బానిసత్వం చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నారు, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చాలా నియోజకవర్గాల్లో బీసీ ఎమ్మెల్యేలు లేని గెలవని పరిస్థితి ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని గాయం వంటిది.

తెలంగాణ ఇంచార్జ్ ఏఐసిసి మెంబర్ మీనాక్షి నటరాజన్ గారి పాదయాత్ర ద్వారా సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మూడు జిల్లాల మీ పార్టీ అధ్యక్షులు ఒకే సామాజిక వర్గం కావున బీసీలకు పార్టీ పరంగా జిల్లా అధ్యక్ష పదవులను కేటాయిస్తారని, అదేవిధంగా స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానం బీసీలకు కేటాయించలేదు, అదేవిధంగా 2009లో ఏర్పడిన చేవెళ్ల లోక్ సభ స్థానం 4 సార్లు ఎన్నికలు జరిగినా ఇప్పటివరకు కూడా బీసీలకు కేటాయించలేదు కావున రాబోవు శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఈ స్థానాలతో పాటు తెలంగాణలో ఇప్పటివరకు బీసీలకు కేటాయించని జనరల్ ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషద్ చైర్మన్, ఎమ్మెల్సీ స్థానాలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ తరుపున బీసీలకు కేటాయిస్తారని ఆశిస్తున్నాము.ప్రస్తుత వికారాబాద్ జిల్లాలోని మూడు జనరల్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మరియు గతంలో మీ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయి ప్రస్తుతం ఇతర పార్టీ నుండి గెలిచిన చేవెళ్ల ఎం పి అందరూ ఒకే సామాజిక వర్గం కావున ప్రస్తుత ప్రభుత్వములో రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్, జిల్లా పరిషత్ చైర్మన్ అన్ని జనరల్ స్థానాలన్నింటిని మీ పార్టీ తరుపున బీసీలకు కేటాయించి దశాబ్దాలుగా బీసీలకు జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని కొంత వరకు భర్తీ చేయాలని కోరుతున్నాం.ప్రజాస్వామ్యాధికారానికి రాని జాతులు అంతరించి పోతాయి కావున బీసీలు సంఘటిత ఐక్య పోరాటాల ద్వారా ఓటు చైతన్యంతో అధికార సాధన దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు.

# వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... కొన్ని వార్తా పత్రికలలో ప్రచారమైనట్లు, వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి గారిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ మరియు ప్రజాసంఘాల నాయకులు ఎస్సీ/ఎస్టీ కేసుల పరిష్కారంపై చర్చించేందుకు కలవడానికి వచ్చినప్పుడు, వారిని కార్యాలయం నుండి వెళ్లిపోవాలని దురుసుగా మాట్లాడారని ప్రచారమవుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. ఈ ఆరోపణలను జిల్లా ఎస్పీ గారు ఖండిస్తూ, ఇలా జరగలేదని స్పష్టంగా తెలిపారు.వాస్తవానికి, ఎస్సీ/ఎస్టీ కేసుల పట్ల వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తూ, చట్టబద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఈ కేసుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవే కాకుండా, ప్రజలను అపోహకు గురిచేసేలా ఉన్నాయని ఎస్పీ గారు పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది . పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి గౌరవం ఇవ్వడం, వారి సమస్యలు శ్రద్ధగా వినడం పోలీస్ డిపార్ట్మెంట్ యొక్క ప్రథమ కర్తవ్యం. కావున భాదితులు ఎవరైనా సరే పోలీస్ అధికారులకు నేరుగా సంప్రదించవచ్చు. మీడియా సంస్థలు, ప్రజలు అసత్యమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులపై నమ్మకంతో భాదితులు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు





# వార్డు మెంబర్ కూడా గెలవనోడు ఎమ్మెల్యే పై విమర్శలు చేయడమా

సత్యమేవ జయతే/హత్నూర: వార్డు మెంబర్ కూడా గెలవనోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై చేసిన విమర్శలు మానుకోవాలని ఆ పార్టీ నాయకులు హెచ్చరించారు. మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడారు. బిఆర్ఎస్ గత పదేళ్ల కాలంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. ప్రజలను మభ్యపెడుతూ అదే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలో కేవలం కల్యాణ లక్ష్మి చెక్కులే పంపిణీ చేస్తుందని గత ప్రభుత్వంలో కూడా కల్యాణ లక్ష్మి అందేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామన్న హామీ తుంగలో తొక్కిందని విమర్శలు చేశారు. పార్టీలు వేరు అయినా రాష్ట్రానికి సీఎం ఒక్కడేనని గుర్తు చేశారు. అధికారికంగా చేసే కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయం చేయడంపై





మండిపడ్డారు. సీఎం ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులే చింపేసుకుని బిఆర్ఎస్ పార్టీ నాయకులపై బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగితే రేపు రాబోయే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని భవిష్యత్తు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు మానుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు మాయిని శ్రీకాంత్, వీరేందర్, ఇబ్రహీం, కృష్ణ, కిషోర్, పటేల్ శేఖర్ గౌడ్ జుట్టు నరసింహులు. వీరేశం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తు పనులను చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..మంగళవారం దౌల్తాబాద్, బాలంపేట్, గోక ఫసల్ బాద్ లలో గల ప్రభుత్వ పాఠశాలు, బాలంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో మరమ్మత్తు పనులు నాణ్యవంతంగా ఉండాలని, టాయిలెట్లు, పాఠశాల గదులకు తలుపులు, కిటికీలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బాల బాలికలకు అనుగుణంగా టాయిలెట్ల ఏర్పాట్లను చేసుకొని పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. స్కావెంజర్ల సిబ్బంది వివరాలతో పాటు నెలవారి జీతాల చెల్లింపులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యంతో పాటు పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా మొక్కలు నాటాలని కలెక్టర్ అధికారులు సూచించారు. బాలంపేటలోని కేజీబీవీ పాఠశాలలో చేపట్టే పనులతో పాటుగా పడకగదుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అదేవిధంగా ప్రహరీ చుట్టుగా బ్లూ షీట్లను అమర్చాలని కలెక్టర్ సూచించారు. కోకా పసల్ బాద్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం అంచనాలను రూపొందించి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధాన రోడ్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.





అనంతరం దౌల్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన క్రమం లో రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంలోపు సమస్యలను పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు.పర్యటనలో భాగంగా హాజరు పట్టికలను పరిశీలించి సకాలంలో పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఎంఈఓ వెంకటస్వామి, పంచాయతీరాజ్ ఏఈ నాగేంద్ర లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ధర్నా బూటకం..నాటకం : బీజేపీ అధ్యక్షుడు రాం చందర్‌రావు

సత్యమేవ జయతే - ధర్మారం ధర్మారం : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై ఢిల్లీలో ఈనెల 6న జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ చేపట్టదలచిన ధర్నా అంతా బూటకం.. నాటకమని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాం చందర్ రావు విమర్శించారు. పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీకి , రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలని సాకు చూపి దానిని బీజేపీ (%దీజీూ%) ప్రభుత్వంపై నెట్టాలని కాంగ్రెస్ చూస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ని బీసీలు నమ్మే ప్రసక్తేలేదన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన కాంగ్రెస్ అందులో నుంచి 10 శాతం ముస్లింలకు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ చేయనున్న ధర్నా కూడా జంతర్ మంతర్ లాంటిదేనని ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఆ పార్టీ అగ్ర నేత దివంగత రాజీవ్ గాంధీతో పాటు ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఎందుకు ఆలోచించలేకపోయారని పేర్కొన్నారు. దీనిని బట్టి ఆ పార్టీకి బీసీలపై ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందని ఆరోపించారు. కేంద్ర క్యాబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు పదవుల్లో ఉండడం ఒక ఉదాహరణ అని అన్నారు.



ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, రాష్ట్ర పార్టీ నాయకుడు గోమాస శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, కాసిపేట లింగయ్య, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల పార్టీ అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, యాదగిరి బాబు, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య, నాయకులు మోరపల్లి సత్యనారాయణ, తాడ్వాయి రాంగోపాల్ రెడ్డి ,గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి , మేడవేని శ్రీనివాస్, సంధినేని లక్ష్మణ్, కర్రే లక్ష్మణ్, యాళ్ల తిరుపతిరెడ్డి, గుండా సత్యనారాయణ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, బైరి శేఖర్, దేవి రాజలింగయ్య, దేవి కొమరేష్ పాల్గొన్నారు.

## అభిజ్ఞ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ కు వినతి పత్రం అందజేత.

సత్యమేవ జయతే/హత్నూర: ప్రైవేటు పాఠశాల అభిజ్ఞ ప్రిన్సిపాల్ ప్రశాంతిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హత్నూర మండలం నవపేట్ గ్రామానికి చెందిన చిలిపి చెట్టి ఎల్లయ్య మంగళవారం మండల ఎంఈవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇద్దరు పిల్లలు దౌల్తాబాద్ లోని అభిజ్ఞ హై స్కూల్ లో మొదటి కుమారుడు రిషికర్ 7వ తరగతి, రెండవ కుమార్తె హిమ వర్షిత 5వ తరగతిలో చదువుకుంటున్నారు. తన ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులకు గురై తనకున్న ఇద్దరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై అభిజ్ఞ ప్రిన్సిపల్ ప్రశాంతిని టీసీ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. దీంతో ఆమె కోపోద్రుకులై ఇష్టానుసారం ఎప్పుడంటే అప్పుడు టి. సి ఇవ్వడం జరగదని, అదనంగా ఫీజు రూ,1500 ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణ చేశారు. ఎలాంటి ఫీజు బాకీ లేనని అదనంగా ఫీజు ఎందుకు కట్టాలని ప్రశ్నిస్తే ఆమె ఇష్టానుసారంగా మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు అని కూడా చూడకుండా,నీ ఇష్టం వచ్చిన దగ్గర కంప్లైంట్ చేసుకోండి అని దురుసుగా ప్రవర్తించారని చెప్పారు. చేసేది ఏమీ లేక మనస్థాపం చెంది తన ఆవేదనను తన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అభిజ్ఞ స్కూల్ నుండి తన పిల్లల టీ.సి ఇవ్వడంతోపాటు ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## ఐటీఐ విద్యార్థులకు అప్రెంటిస్ మేళా.

సత్యమేవ జయతే/హత్నూర: ఆగస్టు 11న ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక ఆరోగ్య రంగాలలో ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులకు అప్రెంటిషిప్ మేళ నిర్వహించడం జరుగుతుందని హత్నూర ఐటీఐ ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పరిశ్రమలలో అప్రెంటిక్స్ ట్రైనింగ్ ఇచ్చేందుకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్ లైన్ www.apprentice.shipindia.gov.in వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసి ఫారం, ఒరిజినల్, జిరాక్స్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## బావిలో దూకిన భార్యను కాపాడేందుకు వెళ్లిన భర్త, మైసయ్య చెల్లెలు నాగమ్మ మృతి.





సత్యమేవ జయతే మోమిన్ పెట్ : బావిలో దూకిన భార్యను కాపాడబోయి భర్త మైసయ్య(60) నాగమ్మ(50) మృతి చెందిన సంఘటన మోమిన్ పేట్ మండల పరిధిలోని చీమలధారి గ్రామంలో చోటుచేసుకుంది. మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చీమలు దారి గ్రామంలో పూజిత వెంచర్లో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి చెందినవారు. గత కొన్ని సంవత్సరాలుగా భార్యా భర్తలు చెల్లెలు బొల్లి నాగమ్మ పూజిత వెంచర్లో కూలీలుగా పనిచేస్తున్నారు. గత రెండు మూడు రోజుల నుండి భార్య అలివేలు భర్త మైసయ్యతో కుటుంబ సమస్యలతో గొడవపడేవారు. భర్త మీద ఉన్న కోపంతో భార్య మంగళవారం ఉదయం బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకోని బావిలో దూకింది. వెంటనే పంట పొలాల్లో ఉన్న కూలీలు భర్తకు సమాచారం ఇవ్వడంతో భర్త మైసయ్య, చెల్లెలు నాగమ్మ, తన భార్యను కాపాడుకోవడానికి ఇద్దరు కలిసి బావి దగ్గరికి వెళ్లారు. భార్య బావిలో పడి చావుతో కొట్టుమిట్టాడుతుంటే తనను కాపాడాలని గాగోల మైసయ్య చెల్లెలు బొల్లి నాగమ్మ ఇద్దరు కలిసి బావిలో దూకారు. దురదృష్టవశాతంతో భార్య అలవేలి బతికి బట్ట కట్టింది. కానీ భర్త గాగోలా మైసయ్య బొల్లి నాగమ్మ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతదేహాలని పోస్టుమార్టం నిమిత్తం కోసం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాగొలా అలవెల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరవింద్ తెలిపారు.

## వేతనాలు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీసు అందజేత



సత్యమేవ జయతే - తాండూర్ తాండూర్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాండూర్ ఎమ్మార్వో కార్యాలయ సిబ్బందికి కార్మికులు సమ్మె నోటీసు ను అందజేశారు. సమస్యలపై ఈ నెల 6 న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాకు ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం వంటలు బంద్ చేసి వెళ్తున్న దృష్ట్యా మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం సీఐటీయూ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. ఏడు నెలలుగా కోడిగుడ్ల బిల్లులు, వంట బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వం గుడ్లకు ఇచ్చే బడ్జెట్‌కు రెండు గుడ్లు కూడా రావు. పైగా మూడు కోడిగుడ్లు పెట్టాలని అధికారులు స్కూల్ సిబ్బంది ఒత్తిడి తెస్తున్నారు. పెట్టిన వాటికే ఏడు నెలల నుండి బిల్లులు పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పులు చేసి పెడతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రామగిరి వరలక్ష్మి, అక్కపెల్లి కమల, ఉరడి సరిత పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి సమక్షంలోనే తన్నుకున్న కమలం శ్రేణులు

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలోని బిజెపిలో వర్గపోరు మరోసారి భగ్గుమంది. సాక్షాత్తు ఆ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే కమలం శ్రేణులు తన్నుకోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పెద్దపల్లిలో జరుగు ముఖ్య కార్యకర్త సమావేశానికి వస్తున్న సందర్భంగా మంగళవారం బిజెపి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై పెద్దపల్లి కమాన్ వద్ద గజమాలతో స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్సెస్ దుగ్యాల ప్రదీప్ కుమార్ రెండు వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రచార వాహనం దిగిపోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పరస్పరం దాడులు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీలో కొద్దిరోజులుగా వర్గ పోరు సాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఎదుటే మారో రెండు వర్గాల మధ్య వర్గ పోరు జరిగి నాయకులు, కార్యకర్తలు తన్నుకున్నారు.

అక్కడే ఉన్న సీఐ ప్రవీణ్ కుమార్ కార్యకర్తలను వారించి రెండు వర్గాలను శాంతింపజేశారు. బిజెపి తన్నులాట పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించింది. రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే గ్రూప్ తగాదాలు



తలెత్తడంతో కొంత అవమానానికి గురైనట్లు కనబడింది. స్వాగతం తెలిపే క్రమంలో ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున మనస్పర్ధలు వచ్చి తన్నుకునే స్థాయికి చేరడం బిజెపి శ్రేణుల్లో కొంత నిరాశను నింపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కుట్రలు ఆపకపోతే.. మహాసంగ్రామం చేస్తాం..

### . కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవన్‌రెడ్డి వార్నింగ్

సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : తెలంగాణ వరప్రదాయనిగా వరల్డ్ ఫేమస్ కాళేశ్వరం ద్వారా రాష్ట్రాన్ని ధాన్యాగారంగా మార్చిన అపరభగీరథుడు కేసీఆర్‌కు కారాగారమా? అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అపోహలను తొలగించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌పై ఆయన తిలకించారు. అనంతరం విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీలు సృష్టించిన అపోహాలను హరీశ్‌రావు పటాపంచలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ ఇచ్చిన బోగస్ నివేదిక ఆధారంగా కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ ప్రజలు తిరగడతారని ఆయన హెచ్చరించారు. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలు, ఎలాగైనా ఆయనను అరెస్టు చేసి జైలులో పెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుటిల కుతంత్రాలకు ఫుల్ స్టాఫ్ పెట్టకపోతే తెలంగాణ చరిత్ర తిరగరాసేలా మరో మహా సంగ్రామానికి తెరదీస్తామని జీవన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ కుట్ర రాజకీయాలను ఎదుర్కోవడానికి ప్రజలతో కలిసి మహాయుద్ధం



చేయడానికి గులాబీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన మలి విడత ఉద్యమం తొలి రోజు నుంచి కేసీఆర్ కు వెన్నుదన్నుగా నిలిచిన గులాబీ ఖిల్లా నిజామాబాద్ జిల్లా నుంచే మళ్లీ కాంగ్రెస్ అకృత్య పాలనపై సమరశంఖం పూరిస్తామని జీవన్ రెడ్డి ప్రకటించారు.

తెలంగాణ సమాజమంతా ఏకమై కాంగ్రెస్ కుటిల కోటలు బద్దలు కొడతామని జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. ఇదిలాఉండగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కాంగ్రెస్ అవినీతి బయోపిక్ లా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం రిపోర్ట్ నిరాధార అవినీతి, బూతులు, అబద్దాలతో వండివార్చిన కాంగ్రెస్ వంటకమని ఆయన వ్యాఖ్యానించారు. ఆది నుంచి తెలంగాణ విలన్ పాత్ర పోషించిన కాంగ్రెస్ నేతలు.. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన చూసి కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. తడారి ఎడారిగా మారిన తెలంగాణ భూములు పచ్చ బారెలా చేసిన కాళేశ్వరం జలధారలు చూసి కాంగ్రెస్ నాయకుల కండ్లు ఎర్రబారుతున్నాయన్నారు.

తెలంగాణ రాష్ట్రం బాగుపడటం ఓర్వలేని ద్రోహులంతా ఒక్కటై కేసీఆర్ పై కక్ష గట్టారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి దశాబ్దాల కల నెరవేర్చడమే కాక అద్భుతమైన పాలనతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై నీలాపనిందలు వేసి విచారణల పేరుతో వేధిస్తూ అవమానాలకు గురిచేయడం దారుణమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలన చూస్తుంటే అలనాడు భద్రాచలంలో రామమందిరం నిర్మించిన రామదాసును జైల్లో పెట్టినట్లు తెలంగాణ ప్రజల కొంగు బంగారం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా జైలులో పెట్టాలని కుట్ర చేస్తున్నట్లుందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయమని, కాళేశ్వరం దేశానికే అన్నం పెట్టే మహాజలశక్తి పీఠమని ఆయన అభివర్ణించారు. తెలంగాణలో కరువుకాటకాలకు, ప్రజల కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం నీళ్లు అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ నాశనం కోరుకునే వంకరబుద్ధి గాళ్లకు ఈర్ష్య, అసూయ పుట్టించే విధంగా జలాభిషేకం చేసిన వరప్రదాయిని కాళేశ్వరంపై విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. గోదావరిలో తెలంగాణ వాటాగా దక్కే ప్రతి నీటి చుక్కని ఒడిసిపట్టే కేసీఆర్ ఆలోచన ఫలితమే కాళేశ్వరం అద్భుతమైన జలదృశ్యమన్నారు.

## విజృంభిస్తున్న ఇసుక మాఫియా ..

## ఇందిరమ్మ ఇండ్లకు యథేచ్చగా కల్తీ ఇసుక రవాణా

సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : ఇసుక మాఫియా రోజురోజుకు పేట్రేగిపోతుంది. ఎవరి భూమి అయినా సరే. నాకేం సిగ్గు అన్న చందంగా మట్టిని ఇసుకగా జల్లడబడుతూ ఇసుకగా మార్చి అడ్డగోలుగా అమ్ముతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ సంబంధం లేనట్టు మిన్నకుంటున్నారు. తమ భూములు సర్వం కోల్పోతున్నామని బాధిత రైతులు నెత్తి నోరు కొట్టుకుంటున్న ఈ మాఫియా ఆగడాలు హద్దు అదుపూ లేకుండా పోతుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ప్రజా ప్రతినిధులు, రాజకీయ అండదండలతో పట్టపగలు ఇందిరమ్మ ఇండ్లకు ఇష్టారీతిగా ఇసుకను సరఫరా చేస్తున్నారు.

చివరకు ఈ మాఫియా ఆగడాలు పాఠశాలల వరకు చేరింది. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ ముల్కనూర్ లోని మోడల్ స్కూల్ ను సందర్శించారు. పాఠశాలలో కావాల్సిన సదుపాయాలను గూర్చి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇది జరిగి పది రోజులు కాకముందే అభివృద్ధి కార్యక్రమాల పేరిట పాఠశాల ఎదుట ఇసుక డంప్ అయింది. అయితే అది ఇసుకనా లేక మట్టినా అనేది తెలియకుండా పోయింది. పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నేరుగా



ఆ మట్టిని చేసి ఇదేనా ఇసుక అంటూ వాపోతున్నారు. ఇటువంటి ఇసుక వంటి మట్టితో కట్టడాలు నిర్మిస్తే అర్ధాంతరంగా కూలిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు బాహాటంగా ప్రశ్నిస్తున్నారు. మట్టిని ఇసుకగా జల్లెడ పడుతున్న ట్రాక్టర్ ఇంజన్లకు నెంబర్లు ఉండవు, డబ్బాలకు అంతకంటే నెంబర్లు ఉండవు, నడుపుతున్న డ్రైవర్లు మైనర్లు లేదా కాగితాలు ఉండవు, లైసెన్సు ఉండవు, అయినా నన్ను ఎవరు ఏం చేస్తారని ధీమాగా రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు తమదంటే తమది ఈ డిపార్ట్‌మెంట్ బాధ్యత కాదని దాటవేస్తున్నారు. మట్టిని ఇసుకగా మార్చి సొమ్ము చేసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

సత్యమేవ జయతే - మధిర మధిర : కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొండూరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మికుల సమస్యలపై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి ఊట్ల కొండలరావుతో కలిసి మధిర డిప్యూటీ తాసీల్దార్ దేవిడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతు లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు.

సంవత్సరానికి రూ. 12 వేలు వెంటనే అమలు చేయాలని, ఉపాధి హామీ ఎన్.ఆర్.ఇ.జీ.ఎస్ లో పనిచేసిన వారే అర్హులనే నిబంధనలను ఉపసంహరించు కోవాలన్నారు. అలాగే వ్యవసాయ



కార్మికులకు 50 సంవత్సరాలు దాటితే రూ.6 వేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు. సహజ, అసహజ ప్రమాదాలకు గురై మరణించిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షలు చెల్లించే విధంగా బీమా పథకం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి రామాంజనం, తలారి రమేశ్, జల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ, పున్నవల్లి అప్పారావు, నరసింహారావు పాల్గొన్నారు.

## కూలుతున్న ఎస్సారెస్పీ కాలువలు.. కన్నెత్తి చూడని అధికారులు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్ డీ-83 ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువల మరమ్మతులపై నిర్లక్ష్యం ఆవరిస్తోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడంతో కాలువలు చిన్నా భిన్నమవుతున్నాయి. పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండలంలో ఎస్సారెస్పీ కాలువలు అధ్వాన్నంగా మారాయి. ఆలనా పాలన కరువై అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్నాయి. అబ్బాపూర్, జూలపల్లి, కుమ్మరికుంట, కాచాపూర్ దాకా దాదాపు 13 కిలోమీటర్ల పొడవున డీ-83 ప్రధాన కాలువ ప్రవహిస్తోంది.

ఈ కాలువ ఎడమ, కుడివైపు ఉప కాలవలు, పిల్ల కాలువలు ఉన్నాయి. ప్రధాన కాలువతో పాటు ఉప కాలువలు పిల్ల కాలువలు పగుళ్లు, గుంతలు పడి బండరాళ్లు తేలి చెట్లు, వృక్షాలతో నిండి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు పూర్తిస్థాయిలో అందడం లేదు. కాలువలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టకపోవడంతో సాగునీరు పంటలకు అందక రైతులకు కష్టాలు తప్పడం లేదు. దీంతో సాగునీరు వృధా పోతుండగా రైతులకు కష్టాలు ఎదురవుతున్నాయి. కాలువల నిర్వహణ కరువై రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు రాలేదని దంపతుల ఆత్మహత్యాయత్నం.. హాస్పిటల్‌కు తరలింపు



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిరుపేద కుటుంబాలకు మంజూరు చేస్తామని చెప్పి, ఇందిరమ్మ కమిటీ అనర్హులను ఎంపిక చేస్తున్నారని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన వంతడుపుల శ్రీనివాస్, సృజన దంపతులు చాలా కాలంగా సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలో ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో అధికారులను, కాంగ్రెస్ నాయకులను ఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నారు. ఇందిరమ్మ కమిటీకి పలుమార్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ లబ్ధిదారుల ఎంపికలో తమ పేరు లేకపోవడంతో వారు అవాక్కయ్యారు. అనర్హులను ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిక చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంగ్రెస్ నాయకుల తీరుతో మనస్థాపం చెంది బాధిత దంపతులు మంగళవారం సుందరగిరి చౌరస్తా వద్ద రోడ్డుపై పెట్రోల్ బాటిల్ తో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.

అర్హులైన తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ఇందిరమ్మ కమిటీ, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. రెండో విడతలో సైతం తమకు పేరు లేకపోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. కాంగ్రెస్ నాయకులు సైతం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆందోళనను స్థానికులు విరమింపజేసేందుకు ప్రయత్నించగా శ్రీనివాస్ ఒంటిపై పెట్రోల్ పోసుకున్నాడు. కొంత పెట్రోల్ తాగాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని వెంటనే 108 వాహనంలో హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## జిల్లా ఎస్ పి పై చర్యలు తీసుకోవాలని సిపిఎం, కేవీపీస్



. వికారాబాద్ లో నిరసనలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. కొడంగల్ తాండూర్ పూడూరు ప్రాంతంలో దళితులపై దాడులు చేసిన నిందితులకు వత్తాసు పలుకుతూన్న తాండూర్ పరిగి డీస్పీ లపై జిల్లా ఎస్ పై చర్యలు తీసుకోవాలని మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చెయ్యడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ దళితుల సమస్యలు పరిష్కారం చెయ్యాలని జిల్లా పోలీస్ అధికారి ఎస్ పి గారికి మెమొరాండం ఇవ్వడనికి పోయిన నాయకులపట్ల బాధితుల పట్ల వివక్ష చూపిస్తు అవమానకరంగా మాట్లాడిన జిల్లా ఎస్ పి పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాముఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ కేవీపీస్ నాయకులు రైతు సంఘం డి వై ఫ్ ఐ నాయకులు సతీష్ లాలా యా లక్ష్మయ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సత్యమేవ జయతే/హత్నూర:జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధుర గ్రామ శివారులో సోమవారం జరిగింది.ఎస్ఐ సుధీర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిలప్ చెడ్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన నడారి సతీష్ (27) జీవితంపై విరక్తి చెంది సోమవారం హత్నూర మండలం మాధుర గ్రామ శివారులో పురుగుల మందు సేవించి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన చిన్నాన్న నడారి లింగయ్య కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు వెంటనే అక్కడికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న సతీష్ ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడని వారన్నారు. మృతుడి చిన్నాన్న లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# పిల్లలకు తల్లిపాలే అమృతం

## - కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య

సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : భూమి మీద పుట్టిన ప్రతి శిశువుకి తల్లిపాలు అమృతంలా పని చేస్తాయని కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సహకారంతో కాకతీయ మెడికల్ కళాశాల సేవార్ధ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు కిలోమీటర్ల వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై కేఎంసీ నుండి హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ వరకు నిర్వహించిన వాకథాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. నేటి ప్రపంచం గుండె మార్పిడికి సైతం శాస్త్ర సాంకేతికతను సాదించినా లిక్విడ్ గోల్డ్ మాదిరి తల్లిపాలను మించిన పౌష్టికాహారాన్ని తయారుచేయలేకపోయిందని అన్నారు. పిల్లలకు రోగనిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు అమృతంలా పని చేస్తాయని అన్నారు. కొంత మంది పిల్లలు దురదృష్టవశాత్తు తల్లిపాలకు దూరంకావడం బాధాకరమని అన్నారు. పిల్లలు తల్లిపాలకు దూరం కావడం పిల్లలతో పాటు తల్లికి సైతం అనారోగ్య కారణంగా మారుతాయని అన్నారు. తల్లిపాలకు దూరమైన చిన్నారుల కోసం ప్రభుత్వం ప్రసూతి హాస్పిటల్స్ మిల్క్ బ్యాంకు లు ఏర్పాటు చేస్తుందన్నారు.



నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో చాలా మంది చిన్నారులు తల్లిపాల కోసం ఎదురుచూస్తున్నారని తల్లిపాలు అందని ఆ చిన్నారులకు మనసున్న తల్లులు మిల్క్ బ్యాంకుల ద్వారా తమ పాలను పంచాలని కోరారు. మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి కేఎంసీ విద్యార్థులు సేవార్ధ క్లబ్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డాక్టర్ శ్రీరాం రెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ బలరాం నాయక్, క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షులు అనన్య, డాక్టర్ నవదీప్, కేఎంసీ విద్యార్థులు, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మేడిగడ్డ రిపేర్ చేతగాక బీఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు : మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

సత్యమేవ జయతే - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ : కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తుందని మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి , శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మేడిగడ్డ రిపేర్ చేతగాక , ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ' కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్రలు- కమిషన్ వక్రీకరణలు %-% వాస్తవాలు' అనే అంశం పై మాజీ మంత్రి హరీష్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మాజీ మంత్రులు డా.సి.లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్ గౌడ్ ,నాయకులు తిలకించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డను రిపేర్ చేయకుండా కాళేశ్వరం కమిషన్ నివేదిక పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలందరికీ క్లారిటీ వచ్చింది.హరీష్ రావు చెప్పినదాన్ని ప్రజల్లో చర్చ పెట్టాలి.కాళేశ్వరం కమిషన్ కాదు. కాంగ్రెస్ కమిషన్.కాంగ్రెస్ డ్రామాలు ప్రజలు అర్థం చేసుకోవాలి.తెలంగాణ లో ప్రాజెక్టులు కట్టినట్టు చేయాలి. నీళ్ళు కిందికి పంపించాలి.ఇదే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు



చేసిన పని. ఆంధ్రా పాలకుల ఆలోచన ఇదేనని పేర్కొన్నారు. కేసీఆర్ హయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి నీళ్లు అందించాలని గొప్ప ప్రాజెక్టను డిజైన్ చేసి నిర్మాణం పూర్తి చేసిందన్నారు. కాళేశ్వరం తో రైతులకు మేలు జరిగిందని వెల్లడించారు.కాంగ్రెస్ గత 20 నెలలుగా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరం గొప్పతనం తెలంగాణ కు చెప్పడానికి కాంగ్రెస్ మరో అవకాశం ఇచ్చిందని వివరించారు. మాయ మాటలు చెప్పి, దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తుందని, ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారని వారు తెలిపారు.

## ఫోర్జరీ పత్రాలతో హౌసింగ్ లోన్లు.. రూ.2.61 కోట్లు కొట్టేసిన కానిస్టేబుల్

సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : వనపర్తిలో ఘరానా మోసం బయటపడింది. ఇంటి పత్రాలను ఫోర్జరీ చేసి బ్యాంకులు, ఫైనాన్షియల్ కంపెనీల నుంచి రూ.2.61 కోట్లను కొట్టేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ప్రజలను మోసాల నుంచి కాపాడాల్సిన పోలీస్ కానిస్టేబుల్‌నే ఈ మోసాల వెనుక ఉండటం కలకలం రేపింది. కాగా మోసపోయిన కంపెనీల్లో పోలీసుల ఇంటి నిర్మాణానికి లోన్లు ఇచ్చే "భద్రత" విభాగం కూడా ఉండటం గమనార్హం.

సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్.గిరిధర్ వివరాలు వెల్లడించారు. బండారు రాకేశ్ అనే కానిస్టేబుల్ ఐదేళ్లుగా లాంగ్ లీవ్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో కొత్త మోసానికి తెరతీశాడు. ఫోర్జరీ ఇంటి పత్రాలను సృష్టించి వాటితో గృహ రుణాలు తీసుకోవడం మొదలుపెట్టాడు. ఇందుకోసం పి.హరీశ్ కుమార్, టి.మల్లేశ్, జి.సందీప్ ఎస్.శేఖర్, బి.కిశోర్ కుమార్‌తో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఈ ఆరుగురు ఓ ముఠాగా ఏర్పడి.. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్ఐసీతో పాటు భద్రత విభాగంలోనూ గృహరుణాలు తీసుకున్నారు.

ఒక కేసులో ఎస్.శేఖర్ అనే వ్యక్తి ఇంటిని రాకేశ్ కొనుగోలు చేసినట్లుగా నకిలీ పత్రాలు రూపొందించారు. ఆ పత్రాలతో రూ.89.30 లక్షల రుణం తీసుకున్నారు. ఇదే



తరహాలో శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటిని ఎస్.శేఖర్ కొనుగోలు చేసినట్లుగా పత్రాలను ఫోర్జరీ చేశారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ, భద్రత విభాగం నుంచి రూ.57.59 లక్షల రుణం పొందారు. ఆ తర్వాత అవే డాక్యుమెంట్స్‌తో ప్రతాప్ అనే వ్యక్తికి రూ.40 లక్షలకు ఇంటిని అమ్మేశారు. అలాగే శివశంకర్ అనే వ్యక్తిని స్వాతి కొనుగోలు చేసినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి ఎల్ఐసీ నుంచి రూ.38 లక్షలు హౌసింగ్ లోన్ తీసుకున్నారు. ఆ ఇంటిని అరుణ్ భాషా అనే వ్యక్తికి అమ్మి, భద్రత విభాగం నుంచి రూ.37 లక్షల రుణం తీసుకున్నారు. ఇలా మొత్తంగా రూ.2,61,89,000 మోసం చేశారు.

తాజాగా ఈ మోసం బయపడటంతో నిందితులను వనపర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో బ్యాంకు అధికారులు, భద్రత విభాగం అధికారుల పాత్రపై విచారణ జరుపుతామని తెలిపారు. దర్యాప్తులో మరిన్ని మోసాలు వెలుగు చూసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు ను చేధించిన వనపర్తి సీఐ ఎం. కృష్ణయ్య, ఎస్సైలు హరిప్రసాద్, రామరాజు, విజయ్ కుమార్ తదితరులను ఎస్పీ అభినందించారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్: నల్లగొండ ఎస్పీ

సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : వనపర్తిలో ఘరానా మోసం బయటపడింది. ఇంటి పత్రాలను ఫోర్జరీ చేసి బ్యాంకులు, ఫైనాన్షియల్ కంపెనీల నుంచి రూ.2.61 కోట్లను కొట్టేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ప్రజలను మోసాల నుంచి కాపాడాల్సిన పోలీస్ కానిస్టేబుల్‌నే ఈ మోసాల వెనుక ఉండటం కలకలం రేపింది. కాగా మోసపోయిన కంపెనీల్లో పోలీసుల ఇంటి నిర్మాణానికి లోన్లు ఇచ్చే "భద్రత" విభాగం కూడా ఉండటం గమనార్హం.

సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఆర్.గిరిధర్ వివరాలు వెల్లడించారు. బండారు రాకేశ్ అనే కానిస్టేబుల్ ఐదేళ్లుగా లాంగ్ లీవ్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో కొత్త మోసానికి తెరతీశాడు. ఫోర్జరీ ఇంటి పత్రాలను సృష్టించి వాటితో గృహ రుణాలు తీసుకోవడం మొదలుపెట్టాడు. ఇందుకోసం పి.హరీశ్ కుమార్, టి.మల్లేశ్, జి.సందీప్ ఎస్.శేఖర్, బి.కిశోర్ కుమార్‌తో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఈ ఆరుగురు ఓ ముఠాగా ఏర్పడి.. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్ఐసీతో పాటు భద్రత విభాగంలోనూ గృహరుణాలు తీసుకున్నారు.

ఒక కేసులో ఎస్.శేఖర్ అనే వ్యక్తి ఇంటిని రాకేశ్ కొనుగోలు చేసినట్లుగా నకిలీ పత్రాలు రూపొందించారు.



ఆ పత్రాలతో రూ.89.30 లక్షల రుణం తీసుకున్నారు. ఇదే తరహాలో శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటిని ఎస్.శేఖర్ కొనుగోలు చేసినట్లుగా పత్రాలను ఫోర్జరీ చేశారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ, భద్రత విభాగం నుంచి రూ.57.59 లక్షల రుణం పొందారు. ఆ తర్వాత అవే డాక్యుమెంట్స్‌తో ప్రతాప్ అనే వ్యక్తికి రూ.40 లక్షలకు ఇంటిని అమ్మేశారు. అలాగే శివశంకర్ అనే వ్యక్తిని స్వాతి కొనుగోలు చేసినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి ఎల్ఐసీ నుంచి రూ.38 లక్షలు హౌసింగ్ లోన్ తీసుకున్నారు. ఆ ఇంటిని అరుణ్ భాషా అనే వ్యక్తికి అమ్మి, భద్రత విభాగం నుంచి రూ.37 లక్షల రుణం తీసుకున్నారు. ఇలా మొత్తంగా రూ.2,61,89,000 మోసం చేశారు.

తాజాగా ఈ మోసం బయపడటంతో నిందితులను వనపర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో బ్యాంకు అధికారులు, భద్రత విభాగం అధికారుల పాత్రపై విచారణ జరుపుతామని తెలిపారు. దర్యాప్తులో మరిన్ని మోసాలు వెలుగు చూసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు ను చేధించిన వనపర్తి సీఐ ఎం. కృష్ణయ్య, ఎస్సైలు హరిప్రసాద్, రామరాజు, విజయ్ కుమార్ తదితరులను ఎస్పీ అభినందించారు.

# పేర్‌లో ఏఎంఆర్‌పీ మోటార్లు .. చెరువులు నింపలేం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఏఎంఆర్‌పీ కాల్వల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో చెరువులు నింపడం జరగదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఏఎంఆర్‌పీ కాల్వలకు సాగునీరందించే నాలుగు మోటర్లకు గాను ఒక మోటారు రిపేర్‌లో ఉండటం, మరో మోటారు ట్రిప్ అవుతుండడం వల్ల పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని తెలిపారు. ఏఎంఆర్‌పీ కాల్వల ద్వారా సాగునీరు అందించే విషయమై మంగళవారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏఎంఆర్‌పీ కాల్వల ద్వారా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వారబంది పద్ధతిలో సాగునీరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆమె ఆదేశించారు.



ముఖ్యంగా ఉదయ సముద్రం నుండి 100 క్యూసెక్కుల నీరు తక్కువగా వస్తున్నదన్నారు. మోటారు మరమ్మతుకు సమయం పట్టే అవకాశం ఉన్నందున, సాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉదయ సముద్రం నుండి 50 క్యూసెక్కుల నీటిని కుషన్ పెంచి విడుదల చేయడం జరుగుతుందని, అదనంగా ఒకరోజు ఇలాగే కొనసాగించాలని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టుకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశించిన నాలుగు నెలల సమయం వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులను నింపడం జరగదన్నారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసి, అనుకున్న మేర సాగునీరు వస్తే చెరువులను నింపడం జరుగుతుందన్నారు.

నాలుగో మోటారు మరమ్మతు తర్వాత బుధవారం నుండి పనిచేస్తుందని, అప్పుడు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు మోటార్లు పూర్తిస్థాయిలో పనిచేసిన తర్వాత ముందే నిర్దేశించిన ప్రకారం ఆయా డిస్ట్రిబ్యూటరీల ద్వారా నిరంతరం సాగు నీటిని ఎలాంటి అవరోధం లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా ఏఎంఆర్‌పీ హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి ల ద్వారా సాగు నీరు అందించేందుకు షెడ్యూల్ రూపొందించినట్లు వెల్లడించారు. గత నెల 28 నుండి నవంబర్ 24వ తే దీ వరకు కాల్వల ద్వారా సాగునీరు ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ నెహ్రూ నాయక్, ప్రభు కళ్యాణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఆంజనేయస్వామి పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా కోదాడ : మంత్రి ఉత్తమ్

సత్యమేవ జయతే – కోదాడ కోదాడ : కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆడిటోరియంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి పారుదల పథకాలపై రాజీపడే ప్రసక్తే లేదన్నారు. నియోజకవర్గంలో చెరువుల ఆక్రమణ తొలగించి ఎఫ్‌టీఎల్ వరకు పటిష్టం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.



నియోజకవర్గంలోని రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4,460 ఎకరాలకు రూ.47.64 కోట్లతో పాలేరు వాగుపై నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌ని రూ.54.03 కోట్లతో 5 వేల ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందన్నారు. %=%9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3,500 ఎకరాలకి రూ.8.45 కోట్లతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్‌ని రూ.244 కోట్లతో 45,736 ఎకరాలకి 4.5 టీఎంసీల నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పులిచింతల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా అయ్యే నీటితో చిలుకూరు మండలంలోని 14,100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.320 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామని తెలిపారు.

– బస్టాండ్ ఆధునీకీకరించేందుకు రూ.16.80 కోట్లు మంజూరు

కోదాడ బస్టాండ్ ఆధునీకరణకు రూ.16.80 కోట్లు మంజూరు చేసినట్లు, ఈ నెల 15న పనులకు శంకుస్థాపన చేస్తామని, 6 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాల రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలని సూచించారు. కోదాడ నియోజకవర్గంలో రూ.228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కిలోమీటర్లు నిర్మిస్తున్నామని, రూ.8 కోట్లతో మునగాల కొక్కిరేణి బ్రిడ్జి నిర్మిస్తున్నామని, అనంతగిరిలో రూ.43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని, డి ఎం ఎఫ్ టి 6 పనులును రూ.12.97 కోట్లతో నిర్మిస్తున్నట్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్యఎస్ వివరించారు. అలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద యూఎస్‌పీసీ ధర్నా

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. బక్క శ్రీనివాస చారి, కె.రత్నయ్య, బి.వెంకటేశం అధ్యక్ష వర్గంగా నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. కొత్త రాష్ట్రం ఏర్పడి 11 ఏండ్లు గడిచినా ప్రభుత్వ విద్యారంగ పరిస్థితి ఇంకా మెరుగు పడకపోవడం శోచనీయం అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ దీర్ఘకాలంగా పరిష్కారం కానీ అనేక సమస్యలు అలాగే ఉన్నాయని, ఉద్యోగుల బిల్లులు అనేకం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా, కొత్త కొత్త పేర్లతో నూతన పాఠశాలను ప్రారంభించడం, ఎక్కువ మంది చదివే విద్యార్థులు ఉన్న పాఠశాలలకు తక్కువ నిధులు ఖర్చు చేస్తూ, తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆలోచనలు చేస్తూ, మరోవైపు విద్యలో కార్పొరేట్ శక్తులను నియంత్రికపోవడం ద్వారా సామాజిక అంతరాలను పెంచి పోషిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా ప్రజలకు కల్పించలేక పోతున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ మేరకు వెంటనే సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం యూఎస్‌పీసీ నాయకులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి మెమోరాండం అందజేశారు.



– డిమాండ్స్:

%–% అన్ని క్యాడర్ల బదిలీల షెడ్యూల్ ని తక్షణమే విడుదల చేయాలి

%–% జీఓ నంబర్ 25ను సవరించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ వర్క్ లోడ్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి

%–% అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

%–% రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలి

%–% కేంద్ర ప్రభుత్వం మెమో నంబర్ 57/05/2021/%ఐడూఔ.(దీ)ణూుజుణ% :03.03.2023 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలి

%–% సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి

%–% స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ, డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీల్లో శాశ్వత నియామకాలు చేపట్టాలి

%–% నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులు ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈఓ పోస్టులు, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలి

%–% 5,571 పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

%–% బీఈడీ, డీఈడీ అర్హతలు ఉన్న ఎస్జీటీలందరికీ సీనియార్టీ ప్రకారం పీఎస్ హెచ్‌ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలి

%–% అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయినందున జీఓ 2, 3, 9, 10 లను రద్దుచేసి జీఓ 11,12 ల ప్రకారం ఎస్ జి టి/ఎల్ పి/పి.ఈ టి లకు కామన్ సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి

%–% సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి

%–% కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలి

%–% మోడల్ స్కూల్స్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి

%–% మోడల్ స్కూల్స్, గురుకుల, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

%–% పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని 01.07.2023 నుండి అమలు చేయాలి

%–% గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి

%–% 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.

%–% ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేయాలి.ఎయిడెడ్ టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలి

%–% పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డెప్యుటేషన్లను రద్దు చేయాలి.

%–% అర్హత లేని, ఆరోపణలు ఉన్న డీఈవోలను తొలగించాలి. దీర్ఘకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని బదిలీ చేయాలి

%–% అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలి

%–% కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ మేరకు ప్రతి సంవత్సరం వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలి

ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, పి.వెంకులు, ఖురుషీద్ మియా, నర్రా శేఖర్ రెడ్డి, వడిత్య రాజు, జి.అరుణ, యాట మధుసూదన్ రెడ్డి, నలపరాజు వెంకన్న, మురలయ్య, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, గణేశ్, ఈర అంజయ్య, ఆర్.లక్ష్మయ్య, జగతి, మూర్తి, వై.సైదులు, శ్రీదేవి, సంధ్య, వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమాధికారిపై చర్యలు లేనట్టేనా..?

సత్యమేవ జయతే – మునిపల్లి మునిపల్లి : సంగారెడ్డి జిల్లా మునిపల్లి లో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్ల దందా అనే శీర్షికన వార్త వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నా జిల్లా అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమాలకు పలుపడేవారిపై తక్షణమే చర్యలు తీసుకుంటే అధికారుల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. కానీ మునిపల్లి మండలంలో అధికారులు ఎలాంటి తప్పు చేసినా పట్టించుకునే నాథుడే కరువైయ్యారా అన్నట్లు జిల్లా అధికారులపై మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. మునిపల్లి తహసీల్దార్, సబ్ రిజిస్టర్ కార్యాలయం డబుల్ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా మారినా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వెయ్యడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగా తహసీల్దార్ డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారుల్లో కదిలిక కనిపించకపోవడం ఆశ్చరంగా ఉందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ స్పందించాలి..

మండలంలో జోరుగా డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లు గత నాలుగు రోజుల క్రితం 'సత్యమేవ జయతే దినపత్రిక'లో వార్త వచ్చినా జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రోత్సాహిస్తున్నారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

– వక్ఫ్ భూములు రిజిస్ట్రేషన్ చేసిన వారిపై..

వక్ఫ్ భూములను రిజిస్ట్రేషన్ చేసినా సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల మైనార్టీలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో మండలంలో రెవెన్యూ అధికారులు ఆడిందే ఆట.. పడిందే పాటగా వ్యాహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వక్ఫ్ భూములను రిజిస్ట్రేషన్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలంటున్నారు. లేనట్లయితే జాతీయ రహదారిపై రాస్తారోకో చెప్పేట్టెందుకు వెనుకడుగు వేయబోమన్నారు.

# ఇల్లెందులో యూరియా కోసం రైతుల ధర్నా



సత్యమేవ జయతే – ఇల్లెందుఇల్లెందు : రైతులకు యూరియా కొరతను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇల్లెందు వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయం ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గత నెల రోజులుగా యూరియా కొరతతో రైతులు రేయనక, పగలనక యూరియా కోసం సొసైటీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను తీర్చలేకపోతున్నాయన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసి అయిన తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు కావాల్సిన యూరియా అందించుటలో విఫలమయ్యారని ఆరోపించారు. అలాగే స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రత్యేక దృష్టి సారించి రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జే. సీతారాములు, నాయకులు పరిశిక రవి, పూణ్యం రంగయ్య, రమేష్, కల్తీ వెంకటేశ్వర్లు, రామచందర్, చిరంజీవి, వినోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ హనుమంతరావు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రాజాపేట మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, యునాని ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సరిపడ మందులు నిల్వ ఉంచుకోవాలన్నారు. అలాగే ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లదే

ప్రభుత్వ ఆస్పత్రుల్లో నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లే తీసుకోవాలన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణుల వద్దకు వెళ్లి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా, సహజ కాన్పుకు ఫిజికల్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించాలన్నారు. దవాఖాన ఆవరణ పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో వెంటనే శుభ్రం చేయించాలని ఎంపీడీఓ నాగవేణిని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'జగదీశ్‌రెడ్డిని విమర్శించే స్థాయి దూదిమెట్ల బాలరాజుకు లేదు'



సత్యమేవ జయతే – సూర్యాపేట

సూర్యాపేట : సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని విమర్శించే స్థాయి గొర్రెలు, మేకల పెంపకం దారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుకు లేదని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు అన్నారు. మంగళవారం కట్టంగూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి కేసీఆర్‌కు వెన్నుదన్నుగా ఉంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక అసెంబ్లీ స్థానాలను గెలిపించిన ఘనత జగదీశ్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగదీశ్ రెడ్డితో పాటు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పై బాలరాజు చేసిన వ్యాఖలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

పెద్ద నాయకుడిపై విమర్శలు చేస్తే దిగ్గజాన్ని అయిపోతాననే భ్రమల్లో ఉంటే మానుకోవాలని హితవు పలికారు. తనకు రాజకీయ భిక్షపెట్టి, కార్పోరేషన్ చైర్మన్ పదవిని ఇప్పించిన జగదీశ్ రెడ్డినే విమర్శించడంపై తీవ్రంగా మండిపడ్డారు. తాను పార్టీ మారితే బీఆర్ఎస్ కు జరిగే నష్టమేమి లేదన్నారు. బాలరాజు ఇప్పటికైనా నీ స్థాయిని గుర్తుంచుకుని మాట్లాడు, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ పక్షాన తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేకల రమేశ్, అనంతుల సతీశ్, చిట్టిమల్ల నర్సింహ్మ, నిమ్మనగోటి శివ, చిర్రబోయిన నాగరాజు పాల్గొన్నారు.



## నేను ఎంపీ కొడుకునంటూ మోసాలు..

## ట్రాఫిక్ సిగ్నల్ వద్ద దొరికిపోయాడు



సత్యమేవ జయతే – కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ : తానొక ఎంపీ కొడుకునని, న్యూరో సర్జన్‌గా పని చేస్తున్నానంటూ నమ్మించి ప్రజలను అమాయకులను చేసి పలు మోసాలకు పాల్పడుతూ పోలీసుల కళ్లు గప్పి తిరిగాడు. చివరకు ఆ నిందితుడు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వీఐపీ ముసుగులో మోసాలకు పాల్పడుతున్న ఏపీ గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి వయిల వెంకటేశ్వర్లు (29) తన పేరును డా విక్రాంత్ రెడ్డి అనే నకిలీ పేరుతో చెలామణి చేస్తూ పలువురిని తన మాయమాటలతో గారడిలో పెట్టి ఘరానా మోసాలకు పాల్పడుతున్నాడు.
ఇదే క్రమంలో కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జేఎన్‌టీయూకు ఎదురుగా సితార ఉమెన్స్ హాస్టల్‌ను నడుపుతున్న ఓ మహిళను తన మాయమాటలు చెప్పి పలుమార్లు హాస్టల్‌లో ఉన్న మెస్‌కు వెళ్లాడు. దీంతో తన బంధువులు, తన జూనియర్లను హాస్టల్‌లో చేర్పిస్తానంటూ నమ్మించాడు. తనకు జూబ్లీహిల్స్‌లో జ్యువెలరీ షాపు ఉందని, ఆమె బంగారు గొలుసును రీమోడలింగ్ చేసి తీసుకొస్తానని నమ్మించాడు.
ఆమె వద్ద ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసును తీసుకొని వెళ్లాకా.. మరింత బంగారం కలపాలని చెప్పి రూ. లక్ష నగదును తీసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీంతో మోసపోయానని గమనించిన భాదితురాలు కెపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతుండగా నిందితుడు ఈ నెల 4న జెఎన్టీయూహెచ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద పోలీసులకు చిక్కాడు. దీంతో పోలీసులు నిందితుడిని తమదైన శైలిలో విచారించగా పలు పోలీస్‌స్టేషన్లలో ఇదే తరహాలో ఫిర్యాదులు నమోదు అయ్యాయని తేలింది. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

### నోరులేని మూగజీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలి..

### వికారాబాద్ లోని ప్రభుత్వ పశు వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్..సుధీర్..






సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లాలోని నోరు లేని మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్యలు ) సుధీర్ అన్నారు.మంగళవారము వికారాబాద్ జిల్లాలో పశు సంవర్ధక శాఖ , పశు వైద్య శాలను మరియు పశువుల దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షా కాలం ఉన్నందున నోరు లేని మూగ జీవాలకు డాక్టర్స్ ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పశు వులకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆదేశించారు. పశువులకు సంబంధించిన రిజిష్టర్లను చూసి ప్రతి రోజు ఎన్ని పశువులు ఆసుపత్రికి వస్తాయి , సిబ్బంది అందరు అందుబాటులో ఉంటున్నారా, డాక్టర్లు, సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి రోజు ఆసుపత్రి కి తీసుకువచ్చే పశువులకు సరి అయిన వైద్యం అందించాలని , ఆసుపత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి , సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నవంబర్ లో దేశానికి కొత్త ప్రధాని..

### లేదా పార్లమెంట్ కు మధ్యంతర ఎన్నికలు ఖాయం.

### -బీరయ్య యాదవ్



ఇప్పుడు ఢిల్లీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

సెప్టెంబర్ లో 75 ఏళ్ళు దాటుతున్న మోడీ జీని పీఎం పదవి నుండి దిగిపోవాలని ఆర్.ఎస్.ఎస్. డెడ్ లైన్
ఆర్.ఎస్.ఎస్. మాటలను మోడీ జీ వింటలేదు..

బీజేపీ లోని 30 మంది సీనియర్ ఎంపీ లు మోడీ జీ కి వ్యతిరేకంగా ఉన్నారు..
మోడీ జీ ఆర్.ఎస్.ఎస్. మాట వినకపోతే...
ప్రతిపక్ష పార్టీ ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టిన
ప్రభుత్వం ఏదైనా ఆర్థిక బిల్లు పెట్టిన
మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి ఈ 30 మంది బీజేపీ సీనియర్ ఎంపీ లు సిద్ధంగా ఉన్నారు..

ఈ ఎంపీ లంత ఆర్.ఎస్.ఎస్. సిద్ధాంతంతో బీజేపీ లో ఉన్నవారు.. బీజేపీ ని మొదటి నుండి అభివృద్ధి చేసిన వాళ్లు
కానీ ఏలాంటి మంత్రి పదవులు, ఆర్థిక ప్రయోజనం పొందని వారు లోలోపల రగిలిపోతున్నారు.
ఈ 30 మంది సీనియర్ బీజేపీ ఎంపీ లు ఎప్పుడైనా అగ్ని పర్వతం బద్ధలై లావా బద్దలు అయినట్లు
మోడీజీ పదవికి, పాలన కు
శరమా గీతం పాడడానికి సిద్ధంగా
మోడీ జీ కి పక్కలో బల్లెం లో ఉన్నారు.

ఇంతేకాక ప్రధాని మోడీ జీ అంతర్జాతీయ స్థాయిలో దౌత్య నీతి లో ఫెయిల్ అయ్యాడు..
బీజేపీ లోని మోడీ గ్రూపులు స్ట్రాంగ్ అయ్యాయి.
వసుంధర రాజే సిందియా రాజస్థాన్, ఉమా భారతి, శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్య ప్రదేశ్ మాజీ సీఎం లు,
రాజ్ నాథ్ సింగ్,నితిన్ గడ్కరి కేంద్ర మంత్రి, యూపీ సీఎం యోగి
బీజేపీలోనే సెపరేట్ గ్రూపు ను నడుపుతున్నారు..

ఆర్.ఎస్.ఎస్. చీఫ్ మోహన్ భాగవత్
మోడీ పేరు తీస్తే..అంటే ఒంటి కాలు మీద లేస్తున్నాడు...కోపం తో సిగం ఊగుతున్నడు.

బీహార్ సర్ ఓట్ల తొలగింపు
అమెరికా ప్రెసిడెంట్ 25% టారిఫ్, పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా సీజ్ ఫైర్..
మోడీ జీ అసమర్థ పాలన కు నిదర్శనం...

ఇక మరోవైపు
రాహుల్ గాంధీ %à
%ప్రతి పక్షాల ఇండియా కూటమి
మోడీ జీ బలహీనమైన
ఈ సమయంలో
యుద్ధానికి సై సై అంటున్నాయి...
మొత్తం మీద ఇంట బయట
అంతర్జాతీయ స్థాయిలో
మోడీ జీ తీవ్ర ఒత్తిడి లో ఉన్నారు.

బీహార్ ఎన్నికల తర్వాత
అక్కడ మండల్ యోధులు లాలూ ప్రసాద్ సుపుత్రుడు తేజస్వి యాదవ్ గెలిచి సీఎం అయి
నితీష్ బీజేపీ ఎన్డీఏ కూటమి బీహార్ ఎన్నికల్లో ఓడిపోతే
మోడీ జీ ఇమేజ్ పూర్తిగా మసిబారి
జీరో అవుతుంది... దీంతో
ఇండియా కూటమి ఇంకా బలపడుతుంది...

ఇలాంటి సమయంలో
మునిగిపోతున్న పడవలో చంద్రబాబు నాయుడు
సిబిఎన్ ప్రయాణం చేయడు..
సిబిఎన్ కి తనకు తన రాష్ట్ర, పార్టీ ప్రయోజనమే ముఖ్యం గా భావిస్తాడు..అందుకే నిర్ణయం తీసుకుంటాడు..
2019 పార్లమెంట్ ఎన్నికల్లో
రాహుల్ గాంధీ తో కలిసి
పోటీ చేశాడు..
ఇప్పుడు తమిళనాడు సీఎం
స్టాలిన్, కేరళ సీఎం లతో మంచి సంబంధాలే ఉన్నాయి..
తన రాజకీయ శిష్యుడు
రేవంత్ రెడ్డి తెలంగాణా సీఎం గా ఉన్నాడు..
సిబిఎన్ కి కావాలంటే
రేవంత్ ద్వారా ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ కి...
సమాచారం వెళుతుంది..
సిబిఎన్ తెలివైన.. పరిపక్వత చెందిన సీనియర్ నాయకుడు.
సిబిఎన్ ఏపీ కి ప్రత్యేక హోదా డిమాండ్ మీద ఇండియా కూటమి వైపు వస్తాడు. ప్రస్తుతం సిబిఎన్ రాక తప్పని పరిస్థితులు ఏర్పడినవి.
ఎన్డీఏ వదిలి
ఇండియా కూటమి లోకి వస్తే
కూటమి కన్వీనర్ అవుతాడు.
కాంగ్రెస్ పార్టీ నుండి పీఎం అభ్యర్థి ఉండడు...
రాహుల్ గాంధీ కి ఇప్పుడు తనకి పీఎం కావాలని లేదు.
సిబిఎన్ పీఎం అవుతాడు
ఎన్డీఏ లోని సెక్యూలర్ పార్టీలను తన వైపుకు తెచ్చుకుంటడు అది అయన బాధ్యత.. అవుతుంది...
నితీష్ కుమార్ గారి జెడియు 12 ఎంపీ లలో
ముగ్గురు 03 బీజేపీ లో చేరుతారు లేదా సెపరేట్ గ్రూప్ గా ఉంటారు..
09 ఎంపీ లు సిబిఎన్ కి మద్దత్తు ఇస్తారు
అలాగే ఏకనాథ్ షిండే కి చెందిన 07గురు ఎంపీ లు కూడా సిబిఎన్ కి మద్దత్తు ఇస్తారు
యూపీ అజిత్ సింగ్ కుమారుని పార్టీ 02 ఎంపీ లు అనుప్రియ పటేల్ 02 ఎంపీ లు
అఖిలేష్ ద్వారా సిబిఎన్ కి మద్దత్తు ఇస్తారు
మహారాష్ట్ర లో మళ్ళీ ఉద్దవ్ థాకరే సీఎం అవుతాడు లేదా ఏకనాథ్ షిండే అవుతాడు.
శరద్ పవార్ అజిత్ పవార్
కాంగ్రెస్.. ఒక్కటి అవుతాయి...
ఏపీ లో పీకే డీసీఎం పోస్టు పోతుంది
లోకేష్ సీఎం అవుతాడు...
సిబిఎన్ టోటల్ 41ఎంపీ లను
కూడా కడతాడు...
ఫైనల్ గా బీజేపీ మోడీ రూలింగ్ ఫినిష్ అవుతుంది.
వెయిట్ కోసం నవంబర్
ఇది జరగక పోతే
2026 మార్చ్ నెల లో
పార్లమెంట్ కు మధ్యంతర ఎన్నికలు వస్తాయి...
ఇండియా లో పూర్తిగా
రాజకీయ పార్టీల.. సమీకరణాలు
మారుతాయి...
అప్పుడు రాహుల్ గాంధీ పీఎం అవుతాడు
సిబిఎన్ వస్తే పీఎం
రాకుంటే
పార్లమెంట్ కు
మధ్యంతర ఎన్నికలు ఖాయం...

-బీరయ్య యాదవ్ రాజకీయ విశ్లేషకులు
నేటివ్ భరత మూలవాసుల ఫోరమ్ (ఎన్బిఎఫ్)

## గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్, పరీక్ష సామాగ్రి పంపిణీ




ఈరోజు దంతాలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు గ్రేస్ సర్వీసు సొసైటీ, ఖమ్మం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్, పలకలు ,పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ వేణు, మురళి రెడ్డి, జాన్ లు సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆదేశానుసారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన యుపిఎస్ బీరిశెట్టిగూడెం, వాల్య తండా, ప్రాథమిక పాఠశాల దాట్ల, యుపిఎస్ బొడ్డార్, దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల, పెద్ద ముప్పారం ప్రాథమిక పాఠశాల, రేఖ్య తండా, యుపిఎస్ ఆగపేట, ప్రాథమిక పాఠశాల నిదానపురం లలో మొత్తం 720 మంది విద్యార్థులకు బ్యాగ్స్ , నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీదేవి మేడం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు అవసరమైన బ్యాగులు ,నోట్ బుక్స్, పెన్నులు , పలకలు అందజేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు వారు ఇచ్చిన మెటీరియల్ నీ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ , ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఎంఆర్సి సిబ్బంది ప్రవీణ్, శ్రీ కవిత, షారుఖ్, మహేష్ పాల్గొన్నారు.

### కొత్తగూడ మండల నూతన ఎస్సైగా రాజ్ కుమార్

### ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలి

### నూతన ఎస్సైగా రాజ్ కుమార్ పిలుపు!




మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలని నూతన ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల నూతన ఎస్సైగా రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మండల ప్రజా ప్రతినిధులు నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.ం

## పోస్టల్ వినియోగదారులకు బిగ్ షాక్..

## 50 ఏళ్ల నాటి సర్వీస్‌కు స్వస్తి

భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్ఠాత్మక సేవను ముగిసేస్తున్నట్లు ప్రకటించింది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున..భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్ఠాత్మక సేవను ముగిసేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుండి భారత తపాలా శాఖ రిజిస్టర్ పోస్ట్‌ను పూర్తిగా మూసివేసి, స్పీడ్ పోస్ట్ సర్వీస్‌లో విలీనం చేస్తుంది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని తపాలా శాఖ తీసుకున్న ఈ నిర్ణయం చాలా అవసరం. అయితే, రిజిస్టర్ మార్గాల ద్వారా మెయిల్ పంపే లక్షలాది మంది పౌరులకు, ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు.. ఒక శకం ముగింపు. ఎందుకంటే వృద్ధులకు ఈ సేవతో తీపి, చేదు జ్ఞాపకాలు ముడిపి ఉన్నాయి.ఈ సేవ లక్షలాది మంది ప్రజల జీవితాల్లో అంతర్భాగం. రిజిస్టర్ పోస్ట్ ద్వారా పోస్ట్‌మ్యాన్ ఉద్యోగ ఆఫర్లు, లీగల్ నోటీసులు, ప్రభుత్వ నోటిఫికేషన్‌లు లేదా ఏదైనా అభినందన లేఖను వారి ఇళ్లకు అందించేవాడు. ఇది కొన్నిసార్లు ప్రజలకు ఆనందాన్ని, కొన్నిసార్లు దుఃఖాన్ని తెచ్చిపెట్టింది. ప్రైవేట్ కొరియర్ యాప్‌లు, ప్రస్తుతం నడుస్తున్న ట్రాకింగ్ సేవలను ఉపయోగించే నేటి తరానికి ఈ మార్పు చిన్నవిషయంగా అనిపించవచ్చు. కానీ మన తల్లిదండ్రుల తరం ప్రజలు ఈ సేవతో భావోద్వేగపరంగా అనుబంధించి ఉంది.
భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్ సర్వీస్‌తో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ ఏకీకరణ వెనుక ప్రధాన కారణాలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మెరుగైన ట్రాకింగ్ సౌకర్యాలు, కస్టమర్ సౌలభ్యం అని ప్రభుత్వం చెబుతోంది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు సామాన్యుల జేబు కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఒకవైపు రిజిస్టర్ సర్వీస్ నమ్మదగినది. అలాగే చౌకగా ఉండేది. ఇప్పుడు దానిని ఖరీదైన స్పీడ్ పోస్ట్ సర్వీస్‌గా మార్చారు.
ఎప్పటి నుండి అమలు:
ఈ ప్రతిపాదనను సెప్టెంబర్ 1 నుండి అధికారికంగా అమలు చేయాలని పోస్టల్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సూచనలు ఇచ్చారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, కోర్టులు, సంస్థలకు సెప్టెంబర్ ముందు దీని గురించి తెలియజేస్తుంది. రిజిస్టర్ పోస్ట్ అన్ని మార్గదర్శకాలను జూలై 31 నాటికి సవరించాలి. ఇందులో మానవ ఆపరేషన్ ప్రక్రియ, శిక్షణ సామగ్రి, సాంకేతిక పత్రాలు మొదలైనవి ఉన్నాయి. రిజిస్టర్ పోస్ట్ లేదా రసీదు ద్వారా రిజిస్టర్ పోస్ట్ వంటి పదాలు ఇప్పుడు స్పీడ్ పోస్ట్‌గా మారనున్నాయి.
ఈ సేవ ఎప్పుడు ప్రారంభమైంది?
పోస్టల్ శాఖ ఈ రిజిస్టర్ సేవ బ్రిటిష్ కాలం నాటిది. ఆ సమయంలో ఈ రిజిస్టర్ పోస్టుల ద్వారా వచ్చే పోస్టులను కోర్టులలో సాక్ష్యంగా సమర్పించవచ్చు. ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, కోర్టులు, విద్యా సంస్థలు ఈ రిజిస్టర్ పోస్టల్ వ్యవస్థను పూర్తిగా ఉపయోగించుకున్నాయి. ఆ సమయంలో కూడా ఈ సేవ పత్రాల భద్రత, సకాలంలో డెలివరీ, చట్టపరమైన ఆధారాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సేవ నమ్మకానికి చిహ్నం.
డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున ఇ-కామర్స్ రాక వినియోగదారుల అవగాహనలను మార్చివేసింది. దీని దృష్ట్యా, రిజిస్టర్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయాలని భావించింది. అయితే రిజిస్టర్ మార్గాల ద్వారా మెయిల్ పంపే లక్షలాది మంది పౌరులకు ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు, ఒక శకం ముగింపు కూడా.

సత్యమేవ జయతే

బుధవారం 06 ఆగస్టు 2025

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ మరియు ఆశ డే కార్యక్రమం






పెబ్బేరు మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవళిక మేడమ్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ (%చీణణ%) గురించి ఆశా కార్యకర్తలకు మరియు వైద్య సిబ్బంది కి ట్రైనింగ్, అల్బెండ్ జోల్ 1వ సంవత్సరము నుండి 19వ సంవత్సరం వరకు పిల్లందరికీ తేది.11- 08 - 2025 రోజు ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీలో, అంగన్వాడీ కేంద్రంలో ఆల్బెండ్ జోల్ ట్యాబ్లెట్ ఇచ్చి మ్రిగించాలి అన్ని చెప్పినారు.అలాగే ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం రోజు డ్రై డే కార్యక్రమమూలో ఆశ కార్యకర్త, వైద్య సిబ్బంది పాల్గొనాలని. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా సీజనల్ వ్యాధులు రాకుండా చుసుకోవాలి.ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, %ూచీవీ% లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు,పాదరక్షకముల అందచేత.

కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లెలో లయన్స్



క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ గారి సహకారంతో జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి గారి సమక్షంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పాదరక్షకములు,చేతి గ్లౌజులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మాట్లాడుతూ కరోన సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఊరు బాగు కోసం సానిటేషన్ చేసి గ్రామ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి ఊరుని ఎంతో పరిశుభ్రంగా ఉంచడంలో వీరి పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఫాస్ట్ జోనల్ చైర్మన్ ఎర్నం శ్రీరాములు సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్ రాపోల్ శ్రీనివాస్ రుద్ర శ్రీకాంత్ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మడిపెద్ది వెంకటేష్ మామిడిసోమయ్య.గ్రామ సచివాలయ సెక్రటరీ వాణి మేడం గ్రామపంచాయతీ సిబ్బంది అఖిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 01 న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.



ఆర్టియు టిస్ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాల యందు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీ సూరం భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలన్నీ ఈనెల 15లోగా పూర్తి చేయుటకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉన్నదని తెలియజేస్తూ సెప్టెంబరు 1న పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ నందు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావలసిందిగా మండల ఉపాధ్యాయులను కోరనైనది. ఇట్టి కార్యక్రమంలో ఇనుగుర్తి పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అమ్మాయి అక్కయ్య గారు మండలి శాఖ కార్యదర్శి రమేష్ అసోసియేట్ అధ్యక్షులు వీరన్న, దేవేందర్,రాములు మరియు ఇనుగుర్తి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## జయపురం పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ లు పంపిణి

నర్సింహులపేట మండలం జయపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల లో సుమారు 80 మంది విద్యార్థులకు ఎనిమిది వెయ్యిల రూ: విలువ చేసే టై %�² బెల్ట్ లు మందుల చుక్కమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ సర్పంచ్ మందుల యాకన్న పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓ వెంకటయ్య మాట్లాడుతూ పాటశాలకు ఎలాంటి అవసరం ఏర్పడిన గ్రామస్తులు సహాయం చేయడంలో ముందుంటారని, విద్యార్థులకు టైం, బెల్ట్ లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులతో కలిసి మందుల యాకన్నకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో తగిన అర్హతలు, మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్న మని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నానమని, విద్యార్థుల



తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట్రాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందుల ఉపేంద్ర, రిటైర్మెంట్ పీఈటీ నెలకుర్తి, వీరారెడ్డి, మాజి ఎస్ఎంఎస్ చైర్మన్ రావుల శ్రీనివాస్, చెన్నారెడ్డి, పీఆర్పీ లు వీరన్న,రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలి.



**ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు న్యూడెమోక్రసీ ధర్నా**

.యూరియా కొరతను నివారించి రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు సిపిఐ(ఎమ్ -ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. నెలరోజులుగా యూరియా కొరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. వెంటనే ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని యూరియా కొరతను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలో జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, పూనెం రంగయ్య,కల్తీ వెంకటేశ్వర్లు,పర్షిక రవి,ఈసం కృష్ణ,ఎట్టి నరసింహారావు, అటికం శేఖర్, ఎనగంటి చిరంజీవి, రమేష్,లాజర్, బొమ్మెర్ల వీరన్న,, గూగులోత్ రామచందర్,మేకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ముందు పివైయల్(పి వై ఎల్) -

వైద్య రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలనీ, సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు)ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రగతిశీల మహిళా సంఘం ఇల్లందు పట్టణ కార్యదర్శి లతక్క అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమం లో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్,రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్, పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోటక్క మాట్లాడుతూఇల్లందు నియోజకవర్గం లో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేయాలి అని,వంద పడకల ఆసుపత్రి ని తొందరగా పేదల కు అందుబాటులోకి తీసుకోరావాలని, వైద్య రంగాలలో డాక్టర్స్,నర్స్, పార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు వేలాది ఖాళీ గా ఉన్నాయి అని, వెంటనే భర్తీ చేయాలనీ, ఆప్థోమలోజిస్ట్, ఈ. ఎన్. టి, గుండెకి సంబంధించిన వైద్యుడిని, చిన్న పిల్లల వైద్యుడిని నియమించాలని, వర్షాకాలం ప్రారంభం అయింది అని, పాము తెలు కాటు వాక్సిన్ ని




అందుబాటులో ఉండాలని, టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు అరికట్టాలని, ఇల్లందు లో శవాల భద్రపరిచే గదిని ఆధునికరించాలని, రాత్రి సమయం లో డాక్టర్స్ ని అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కొందరు డాక్టర్స్ ప్రైవేట్ క్లినిక్ ని నిర్వహిస్తు సమయంపాలన పాటించడం లేదని ఆవేదన చెందారు.వైద్య రంగాల్లో సమస్య లు పరిష్కారం చేయకుంటే వైద్య శాఖ మంత్రి ని ముట్టడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి,బిఆర్ఎస్ పార్టీ లపై మంత్రి వాకటి శ్రీ హరి ఫైర్.

**మంత్రి వెంట మిడియా చిట్ చాట్ లో పాల్గోన్న కోరం కనకయ్య.**

**42% రిజర్వేషన్ అమలు కోసం తెలంగాణ బిజెపి,బిఆర్ఎస్ నాయకులు తమ వెంట కదిలి రావాలని విజ్ఞప్తి.**

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 42% బిసి రిజర్వేషన్ లో భాగంగా పార్లమెంట్ లో బిసి రిజర్వేషన్ బిల్లు అమోదించాలని కోరుతూ టిపిసిసి ఛలో ఢిల్లీ మహధర్నా పిలుపు లో భాగంగా ఈరోజు ఢిల్లీ డాక్టర్ బిఆర్ అంభేద్కర్ ఆడిటోరియం వద్ద తెలంగాణ రాష్ట పశు సంవర్ధక శాఖ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ మంత్రివర్యులు వాకటి హరి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి మిడియా చిట్ చాట్ లో పాల్గోన్న ఇల్లందు



నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య . వారితో పాటు పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ,బయ్యారం మండలం సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,నాయకులు భుక్యా ప్రవీణ్ నాయక్,టిన్జివో నాయకులు తదితరులు పాల్గోన్నారు..

## వారసత్వంగా వస్తున్న భూమికి పాస్ బుక్ చెయించాలి...

వారసత్వంగా వస్తున్న భూమి ముత్తయ్య వీరయ్య మనవడు ప్రేమ్ కుమార్ కు ఉండవలసిన ఒక ఎకుర 20 గుంటలకు పాస్ పుస్తకం చేయించాలని తుంగతుర్తి తహసిల్దార్ ఆఫీస్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు గంధంలాలయ గొల్లపెల్లి మహేష్ జిల్లా కమిటీ సభ్యులు పల్లేరుల రమేష్ గాదె కృష్ణ రామాంజనేయులు యాకయ్య తదితరులు



# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్

# త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో

# మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ

### రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు





సుజాతనగర్ మండల కేంద్రంలో మంగళవారం నాడు మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది "ఈ కార్యక్రమానికి అతిథిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శు భపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకం అని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని అన్నారు, మాదిగ జిల్లా నాయకులు చదలవాడ సూరి మాట్లాడుతూ, సమాజంలో మన జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు ,కోండ్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మంద రాజు, గుండేటి రాములు, కాకటి తిరుపతయ్య, సిరికొండ ప్రసాద్ , దంసలపూడి నాగరాజు, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, శీల పోగు సురేష్ ,బొజ్జ జాను, గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ కాకాటి నరసింహారావు, చర్ల అమృతరావు ,బుట్టి శ్రీను ,చర్ల నవీన్, గార్ల రాజు ,తాళ్లూరి స్వామి దాసు, గుండేటి నాగరాజు ,దామెర్ల తేజ, మంద చంటి ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను ,ఇనపనూరి రమేష్, మురిపిటి నాగయ్య ,బుట్టి శ్రీను, సుధాకర్ ,నరసింహారావు, శివ, వేల్పుల సంతోష్ ,కుక్క ముడి ప్రసాద్, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ ,కత్తి మనోజ్ ,కవులూరు జగన్ కుక్క ముడి జగదీష్, సాత్విక్ ,కుక్క ముడి ముత్తయ్య, కత్తి తిరుపతిరావు పెడమర్తి శేషు, తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించాలి





### అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .అనిల్ కుమార్

:మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండే మీసేవ సర్వీసెస్ అందించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్ అన్నారు, వినియోగదారుల నుంచి అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సర్టిఫికెట్స్ అప్లై చేసేటప్పుడు అప్లోడింగ్ డాక్యుమెంట్స్ అడిగినప్పుడు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మాత్రమే అప్లోడ్ చేయాలని మీసేవ నిర్వాహకులకు సూచించడం జరిగింది. తప్పుడు డాక్యుమెంట్లకు అప్లోడ్ చేసినట్లయితే లేదా ఎంప్టీ పిడిఎఫ్ అప్లోడ్ చేసిన లేదా ఏదైనా డాక్యుమెంట్ ని మార్ఫింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ సేవకు వచ్చే దరఖాస్తుదారులతో క్రమశిక్షణతో మాట్లాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,సూచించారు. అనాథరైజ్ లొకేషన్స్ లో మీసేవ నిర్వహించినట్లయితే అట్టి మీసే వాళ్లను క్యాన్సిలేషన్ చేయడం జరుగుతుందన్నారు,ఈ సమావేశంలో ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.







:మొన్న రాత్రి కురిసిన వర్షానికి నర్సింహులపేట మండలం కొమ్ములవంచ రైట్ కెనాల్ ఆయకట్టు ఒక్కసారి ఉధృతంగా ప్రవహించడంతో జయపురం మరియు బక్క తండా గ్రామపంచాయతీ పరిధిలో కాలువకు గండిపడి సుమారు 10 ఎకరాలు నాటు వేసిన పొలం కొట్టుకుపోవడం జరిగింది... దీంతో వెంటనే అక్కడికి రైతులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ గారులి మరియుఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించి

డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారి సూచన మేరకు రైతుల సహాయముతో జెసిబి మరియు ట్రాక్టర్ ల తో వెంటనే 36 గంటల్లో లోపు గండి పూడ్చడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మొత్తం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ గారు మరియు ఇరిగేషన్ అధికారులు పరిశీలించడం జరిగింది .. కార్యక్రమంలో శీను, వెంకన్న, బిక్కు రైతులు పాల్గొన్నారు

## యువకుడి సజీవ దహనం.



.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,వ్యవసాయ భూమికి ద్విచక్ర వాహనంపై వెళ్తూ విద్యుత్ షాక్ తో వాహనంతో సహా మంటలతో దగ్ధమై యువకుడు మృతి చెందిన ఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది..

గుండాల సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం....శంభుని గూడెం పంచాయితీ వెన్నెలబైలు గ్రామానికి చెందిన పర్సిక రాజు (35) ద్విచక్ర వాహనంపై వ్యవసాయ భూమి వైపు వెళుతున్నాడు మార్గంలో గమనించకుండా ఉన్న విద్యుత్ హై టెన్షన్ తీగల తగలడంతో విద్యుత్ ఘాతం తగలడంతో పాటు ద్విచక్ర వాహనం దగ్ధమై అక్కడికక్కడే మృతి చెందాడు.. విద్యుత్ తీగ ద్విచక్ర వాహనానికి ఆనుకొని ఉండడంతో దద్దమవుతున్న మృతున్ని చూస్తూ కుటుంబ సభ్యులు గ్రామస్తులు రోదిస్తున్న తీరు అందరిని కలిసి వేసిందిమృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్టు పోలీసులు.. ఘటనపై పోలీసు విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేస్తున్నారు

## అశ్వారావుపేట పేకాట స్థావరం పై పోలీసులు దాడి



అశ్వారావుపేట మండలం నారాయణపురం కాలనీలో శివారు లోని పేకాట స్థావరం పై దాడి చేసినట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు. 8 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని రూ. 3,790 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశారు. గత నెల 31న పట్టుబడిన 6 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

### భద్రాద్రికి అవార్డు రావడం గర్వకారణం కలెక్టర్




కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో చేపట్టిన అస్పిరేషన్ ల్ డిస్టిక్ ప్రోగ్రామ్ లోభాగంగా అమలు చేస్తున్న"సంపూర్ణత అభియాన్ "లో భద్రాద్రి జిల్లాకు అవార్డు రావడం గర్వకారణమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కలెక్టరేట్ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులను అభినందించి అవార్డులు ప్రధానం చేశారు.

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషధం..
# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది.పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.
గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.



నిద్రలేమి సమస్యకు..
మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది.అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు..
మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు..
మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హోల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది.ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..
# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.